తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

సంపుటి:02 సంచిక :267 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 10 శుక్రవారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



### ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును
## ప్రారంభించిన ప్రధాని మోదీ

**భువనేశ్వర్,జనవరి 9 తెలుగు వెలుగు:**

విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను..

వివరాలు 2లో

### ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో
## ఆ ప్రక్రియ మళ్లీ వాయిదా

**న్యూఢిల్లీ,జనవరి 9 తెలుగు వెలుగు:**



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదాపడింది. ఇస్రో ఇటీవల రీషెడ్యూల్ చేసిన ప్రణాళిక ప్రకారం.. ఈ ప్రక్రియ ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది.

వివరాలు 2లో



# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

● బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్ ● సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం ● రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి






**హైదరాబాద్,జనవరి9తెలుగు వెలుగు:**

'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

వివరాలు 2లో

## ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,జనవరి 9 తెలుగు వెలుగు:**

దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. అధికార, విపక్ష పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

వివరాలు 2లో

### ఫార్ములా కేసులో ముగిసిన
## కెటిఆర్ విచారణ

- ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు
- నిధుల మళ్లింపుపై ముగ్గురు అధికారుల ఆరా
- విచారణ సమయంలో హాజరైన అడ్వకేట్ రామచంద్రరావు
- రేవంత్ ప్రశ్నలనే ఎసిబి అడిగిందన్న కెటిఆర్

**హైదరాబాద్,జనవరి9తెలుగు వెలుగు:**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కాగా..దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగింసింది.



వివరాలు 2లో



## సుప్రీంలో కెటిఆర్‌కు చుక్కెదురు

- క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో
- 15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా

**న్యూఢిల్లీ,జనవరి9తెలుగు వెలుగు:**

వివరాలు 2లో

### మాజీ మంత్రి హరీశ్‌రావు
## గృహ నిర్బంధం

కోకాపేటలోని ఆయన గృహం వద్ద భారీగా మోహరించిన పోలీసులు

**హైదరాబాద్, జనవరి 9 తెలుగు వెలుగు:**



బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగిస్తున్నది. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విధిస్తూ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నది.

వివరాలు 2లో

### అలా అయితే ఇండియా కూటమి
## ముగించండి : ఒమర్ అబ్దుల్లా

**న్యూఢిల్లీ, జనవరి 9 తెలుగు వెలుగు:**



జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే అయితే 'ఇండియా' కూటమి పొత్తును ముగించాలని సూచించారు. ఆ కూటమికి నాయకత్వం, ఎజెండా వంటివి ఏమీ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. 'ఇండియా' కూటమిలో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడంపై గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఒమర్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. 'దీని గురించి నేను ఏమీ చెప్పలేను. ఎందుకంటే ఢిల్లీ ఎన్నికలతో మాకు సంబంధం లేదు. ఆప్, కాంగ్రెస్, క్షేత్రస్థాయిలో ఉన్న ఇతర పార్టీలు బీజేపీని ఎలా ఎదుర్కోవాలో నిర్ణయించుకోవాలి' అని అన్నారు. కాగా తనకు తెలిసినంత వరకు 'ఇండియా' బ్లాక్‌కు ఎలాంటి కాలపరిమితి లేదని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు కూటమి సమావేశాన్ని నిర్వహించడం లేదని చెప్పారు. దీంతో కూటమి నాయకత్వం, ఎజెండా, ఉనికి గురించి తనకు స్పష్టత లేదని అన్నారు. 'అది (ఇండియా బ్లాక్) కేవలం పార్లమెంట్ ఎన్నికల కోసమే అయితే వారు కూటమిని ముగించాలి' అని సూచించారు.

### ఈనెలలోగా పౌర స్మృతి బిల్లును
## పాస్ చేస్తాం : సీఎం పుష్కర్ సింగ్ ధామి

**బరేలీ, జనవరి 9 తెలుగు వెలుగు:**



ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ నెల నుంచే ఉమ్మడి పౌర స్మృతి అమలు కానున్నది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. యూపీలోని బరేలీలో జరినగి ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 29వ ఉత్తరయాని మేళాను సీఎం ధామి ప్రారంభించారు. 2024, ఫిబ్రవరి ఏడవ తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును పాస్ చేసింది. ఆ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం వెంటనే దక్కింది. ఆ తర్వాత మార్చి 12, 2024లో నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని రూపొందించారు. జనవరి 2025 నుంచి ఆ చట్టాన్ని పూర్తిగా అమలు చేయనున్నట్లు చెప్పారు. యూసీసీ అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ డెవలప్ చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం ధామి గతంలో తెలిపారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## సంపాదకీయం

### టిటిడి నిర్లక్ష్యానికి

# పరాకాష్ట !

తిరుపతిలో దారుణం జరిగింది. వైకుంఠ ఏకాదశి దర్శన టిక్కెట్ల కోసం వచ్చిన ఆరుగురు భక్తులను టిటిడి నిర్లక్ష్యం ఏకంగా వైకుంఠం చేర్చారు. వేలకోట్ల ఆదాయం..వందల్లో ఉద్యోగులు..వేలమంది పోలీసులు.. ఇంతమంది ఉన్నా కనీసం టోకెన్లు సక్రమంగా అందించడం కూడా రాని దౌర్భాగ్యం కనిపించింది. మొన్నటికి మొన్న పుష్ప సినిమా సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో ఓ మహిళ మృత చెందింది. ఆమె కుమారుడు చావుబతుకుల్లో ఆస్పత్రి బెడ్‌పై పోరాడుతున్నాడు. గతంలో ఆలయాల్లో కూడా తొక్కిసలాట ఘటలను చూశాం. ఇవన్నీ గుణపాఠాలు. ఇలాంటివి చూసినప్పుడు ఎలా ఉండకూడదో నేర్చుకోవాలి. తిరుమల లాంటి ప్రదేశాల్లో మరీ అవసరం. కానీ అలా జరగడం లేదు. సాధారణ రోజుల్లో తొక్కిసలాటలే..పర్వదినాల్లో కూడా అలాగే జరిగితే ఎలా అన్నది ఆలోచన చేయాలి. అయితే వైకుంఠ ద్వార దర్శనం కోసం ముందే టిక్కెట్లు అమ్మడం లేదా, టోకెటన్లు ఇవ్వడం అన్న దౌర్భాగ్యం ఏమిటో అర్థం కాదు. ఇంతగా ప్రచారం చేసి భక్తులను రప్పించి, సరిగా ఏర్పాట్లు చేయకుండా తొక్కిసలాటకు కారణమైన టిటిడి అధికారుల నిర్లక్ష్యం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. పోలీసుల ప్రేక్షక పాత్ర ఇక్కడ స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు కూడా అదే కనిపించింది. టిటిడి ఛైర్మన్, ఇవో, అదనపు ఇవో ఇలా అనేకమంది నెలరోజుల ముందునుంచే అనేక రకాలుగా సమీక్షలు చేశారు. అట్టహాసం ప్రకటించారు. కానీ జరగాల్సిన నష్టం జరిగింది. వైకుంఠ ఏకాదశి సర్వదర్శన టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం దారుణమైన ఘటనగానే భావించాలి. టోకెన్ల జారీకి తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో 90 కౌంటర్లు ఏర్పాటు చేయగా... బైరాగిపట్టెడ వద్ద ఈ దారుణం జరిగింది. దైవదర్శనం కోసం వచ్చే భక్తులు రెండు రోజులముందే టోకెన్లు పొందాలని నిబంధన పెట్టడమే దారుణం. అలా కాకుండా తిరుమలలో క్యూలైన్లలో వచ్చిన వారికే దర్శనం కల్పించివుంటే ఈ దారుణం జరిగివుండేది కాదు. తిరుపతిలో టోకెటనలు పొందాలనడమే దారుణం. క్యూలైన్లో ఉన్న భక్తులను ఒక్కసారిగి విడిచిపెట్టడంతో తోపులాట జరిగిందని, ఒకరినినొకరు తోసుకుంటూ పోవడంతో ఈ ఘటన జరిగిందని అక్కడ ఉన్నవారు చెబుతున్నారు. సరిగా భద్రత లేదని 3, 4గురు పోలీసులు ఉన్నారని.. తొక్కిసలాట జరిగినప్పుడు 20 మంది వరకు వచ్చారని తెలిపారు. నాలుగు లైన్లలో ఉన్నవారిని ఒక్కసారి వదలడంతో ఈ సమస్య వచ్చిందని అంటున్నారు. ప్రతి ఏడాది తాము వైకుంఠ ఏకాదశికి తిరుమల వస్తామని, ఇలా జరగడం ఇది మొదటిసారని భక్తులు తెలిపారు. నిజానికి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీ చేసినా, లేకుంటే దర్శనం కోసం నేరుగా వచ్చిన వారికి మాత్రమే టోకెన్లు జారీ చేసినా ఈ దుర్ఘటన జరిగివుండేది కాదు. కానీ అలా కాకుండ రెండ్రోజుల ముందే భక్తులు వచ్చేలా చేసి, క్యూలైన్ల వద్ద పడిగాపులు కాచేలా చేయడం ఎంతవరకు సమంజసమో టిటిడి పెద్దలు చెప్పాలి. శ్రీవారిమీద భక్తితో వేలకోట్లు టిటిడికి భక్తులు చెల్లిస్తున్నా విఐపిల సేవలు తరిస్తున్నారు. వారికే దర్శనం విషయంలో పెద్దపీట వేస్తున్నారు. కొండపైనే ఏర్పాట్లు చేసి, టోకెన్లు ఇచ్చి ఉంటే ఈ తొక్కిసలాట జరిగేదికాదు. తిరుపతిలో టిక్కెట్లు ఇవ్వడంతో భక్తుల సంఖ్య పెరిగిందని దానికి తగ్గట్టుగా పోలీసు భద్రత లేదని అరథం అవుతోంది. భక్తులను క్యూలో ఒక్కసారిగి విడిచిపెట్టకూడదని.. ఒక్కొక్క క్యూలైన్ విడిచిపెడితే తొక్కిసలాట జరిగేది కాదని కూటా అంటున్నారు. ఒకటో కంపార్టుమెంట్ నుంచి వదిలితే బాగుండేదని, అలా కాకుండా 4, 5 క్యూలైన్లు విడిచిపెట్టారని దీంతో అంతా ఒకేసారి రావడంతో తోపులాట జరిగిందని భక్తులు తెలిపారు. ఒక్కసారిగా గేట్ తీసినప్పుడు భక్తులంతా తోసుకుని వచ్చారని.. తెలిపారు. పురుషులు కూడా మహిళలు, పిల్లలు ఉన్నారని చూసుకోవడం లేదని తోసుకుంటూ వచ్చారని అర్థం అవుతోంది. నిజానికి శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల విషయంలో ఆదినుంచీ టిటిడిది నిర్లక్ష్యమే. వేలమంది వస్తుంటే అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయకుండా..విఐపిలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉంటున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్నాయి. దీని కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసిందని చెబుతోంది. తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి టోకెన్లను జారీ చేయాలని టీటీడీ యంత్రాంగం తొలుత నిర్ణయించింది. అయితే... బుధవారం మధ్యాహ్నం నుంచే కేంద్రాల వద్దకు భారీగా భక్తులు తరలి రావడం మొదలైంది. రాత్రి 8 గంటలకు ఒత్తిడి మరింత పెరిగింది. క్యూలైన్లలోకి రాత్రి 9 గంటల నుంచి భక్తులను పంపించడం మొదలుపెట్టారు. దీంతో కేంద్రాల వెలుపల నిరీక్షిస్తున్న భక్తులు క్యూలైన్లలో ప్రవేశించడానికి ప్రయత్నించే క్రమంలో తొక్కిసలాటలు జరిగాయి. మరీ ముఖ్యంగా... బైరాగిపట్టెడ, విష్ణు నివాసం, ఇందిరా మైదానం కేంద్రాల వద్ద తొక్కిసలాటలు జరిగాయి. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డరు. వారిని రుయా ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఇక్కడ భక్తులను అదుపు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు కానీ, తగిన పోలీసు సిబ్బంది కానీ లేదని అర్థం అవుతోం. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో భక్తులొస్తారని తెలిసీ.. అందుకు తగ్గట్లు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని స్పష్టంగా తెలుస్తోంది. విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత లేకుండా టిటిడి అధికారులు వ్యవహరించారు. ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇకపోతే సాధారణ రోజుల్లో కూడా తిరుమలలో కంపార్టుమెంట్లలో కూచోబెట్టడం, ఒక్కసారిగా వదలడం, తోపులాట జరిగేలా చేస్తున్నారు. తిన్నగా భక్తులు స్వామిని దర్శించుకునే పరిస్థితి లేదు. తిరుమల విధానాల్లో సంస్కరణలు రావాలి. నేరుగా వచ్చే భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు ఉండాలి. ఆన్‌లైన్‌తో పాటు, ఆఫ్‌లైన్ విధానం బలపడాలి. శ్రీవాణి టిక్కెట్లు పొందిన భక్తులను కూడా క్యూలో తోసేస్తున్నారు. వారు టిక్కుట్లు పొందాక సరైన వసతి కల్పించడం లేదు. వసతి కోసంమరోచోటికి పరుగెత్తాలి. అక్కడ రాజముద్ర వేసుకున్నాక మరోచోటికి పరుగెత్తాలి. ఇలాంటి గందరగోళం లేకుండా సింగిల్ విండో విధానంలో దర్శనం, వసతి టిక్కెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. అలాగే తాజా దుర్ఘటన నేపథ్యంలో తిరుమలలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి.

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

మొదటిపేజీ తరువాయి

చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

### ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును

## ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హెూటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

### ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే

## పోటీ చేస్తున్నా :

మొదటిపేజీ తరువాయి

కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరఫున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. హ్యాట్రిక్ విక్టరీతో మూడోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ భావిస్తున్నది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

### ఫార్ములా కేసులో ముగిసిన

## కెటిఆర్ విచారణ

మొదటిపేజీ తరువాయి

ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేం దుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించ డానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్-న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు. ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పూర్తి స్థాయిలో ఏసీబీ విచారణకు సహకరించా. నాకున్న అవగాహన మేరకు ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా. విచారణకు ఎప్పుడు పిలిచినా, ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సహకరిస్తానని చెప్పా. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు. ఇది ఒక చెత్త కేసు. రాజకీయ ఒత్తిడితో మీరు ఏం చేస్తున్నారో కూడా మీకే తెలియడంలేదు, పూర్తిగా అసంబద్ధమైన కేసు అని అధికారులకు చెప్పాను. నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారు.. కొత్తగా అడిగిందేమీ లేదు. పైసలు పంపాను అని నేనే చెబుతున్నాను.. డబ్బులు వచ్చాయని వాళ్ళు చెబుతున్నారు. ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని అడిగా' అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్‌కుమార్ అభ్యంతరం తెలిపారు. మీడియాతో మాట్లాడితే భయమెందుకని కేటీఆర్.. డీసీపీని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ మీడియా సమావేశం పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులను పోలీసులు తోసేయడంతో... కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, రేవంత్ చెప్పిన ప్రశ్నలనే అధికారులు అడిగారని కేటీఆర్ అన్నారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

### ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో

## ఆ ప్రక్రియ మళ్లీ వాయిదా

మొదటిపేజీ తరువాయి

అయితే ఉపగ్రహాల మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అనుసంధాన ప్రక్రియను మరోసారి వాయిదా వేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 500 నుంచి 225 మీటర్లకు తగ్గించేందుకు ఓ ప్రయోగం నిర్వహించింది. అయినా రెండు శాటిలైట్స్ మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో మరోసారి స్పేడెక్స్ డాకింగ్‌ను వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇస్రో తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం రెండు ఉపగ్రహాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. అయితే ఈ డాకింగ్?ప్రక్రియ రీషెడ్యూల్ తేదీని మాత్రం ప్రకటించలేదు. మొదట స్పేడెక్స్ మిషన్‌లో డాకింగ్ ప్రక్రియను జనవరి 7న నిర్వహించేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే మిషన్‌లో కొన్ని సాంకేతిక అవరోధాలు తలెత్తడంతో జనవరి 9వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. ఇవాళ కూడా డాకింగ్ సాధ్యపడకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. కాగా ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది.

## సుప్రీంలో కెటిఆర్‌కు చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ సుప్రీం కోర్టు సీజేఐ నిరాకరించారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన వెంటనే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే దాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదంటూ 15 విచారణ జరుపుతామంటూ ఆరోజు లిస్ట్ చేశారు. అయితే ఈరోజు కేటీఆర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాసనం ముందు హాజరై.. ఇది చాలా సున్నితమైన అంశమని.. కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నందున్న ఈరోజు లేదా రేపు విచారణ జరపాలని కేటీఆర్ న్యాయవాదు కోరారు. అయితే ఇది అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ ఈనెల 15న విచారణకు లిస్ట్ చేసినందున ఇక ఆరోజే విచారస్తామని సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

### మాజీ మంత్రి హరీశ్‌రావు

## గృహ నిర్బంధం

మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం ఉదయంమే కోకాపేటలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. హరీశ్‌రావును కలవడానికి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కాగా, ఏసీబీ విచారణకు న్యాయవాదితో వెళ్లేందుకు హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేటీఆర్‌ను విచారించే ఏసీబీ కార్యాలయంలో దర్యాప్తు గదికి పకనే ఉన్న గ్రంథాలయ గదిలో న్యాయవాది ఉండేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలన్న ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించలేదు. గురువారం జరిగే విచారణ తీరును బట్టి అవసరమైతే పిటిషనర్ మళ్లీ కోర్టుకు రావచ్చని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 6న ఏసీబీ దర్యాప్తుకు న్యాయవాదిని వెంటబెట్టుకుని వెళ్తే పోలీసులు అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం భోజన విరామ సమయంలో హైకోర్టు అత్యవసర విచారణ జరిపింది.

## పసిడి ప్రియులకు షాకింగ్ న్యూస్..

### 80వేలకు చేరిన బంగారం ధర

తెలుగు వెలుగు ప్రతినిధి

దేశంలో బంగారం ధరలు భారీగా పెరిగాయి. 10 గ్రాములు తులం బంగారం ధర 80వేలకు చేరుకుంది. ఈ నేపథ్యంలో నేడు జనవరి 9వ తేదీ గురువారం హైదరాబాద్ తో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.దేశంలో బంగారం ధరలు భారీగా పెరిగాయి.కొత్త సంవత్సరం ప్రారంభంలో తగ్గుతూ..స్థిరంగా ఉన్న బంగారం ధరలు నేడు భారీగా పెరిగాయి. ఆల్ టైం గరిష్టానికి చేరుకున్నాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 80, 050 ఉండగా..22క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,850 రూపాయలు పలుకుతోంది.బంగారం ధరలు పెరగడానికి ప్రధాన కారణంగా అంతర్జాతీయంగా నెలకున్న మార్కెట్ పరిస్థితులే అని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి అమెరికా మార్కెట్లో ప్రస్తుతం బంగారం ధర భారీగా పెరుగుతోంది. ఒక ఔన్సు బంగారం ధర 2670 డాలర్ ఎగువన ట్రేడ్ అవుతోంది.బంగారం ధర పెరగడానికి మరో ప్రధాన కారణం ఏంటంటే అమెరికా ఆర్థిక వ్యవస్థలో ఆశించిన విధంగా ఆర్థిక గణాంకాలు రాకపోవడం కూడా ఒక కారణమనిచెప్పవచ్చు. అలాగే అమెరికాలో ఆర్థిక సంక్షోభం నీడలు పెట్టుబడిదారులను భయపెడుతున్నాయి.ఈ కారణంగా బంగారం ధర భారీగా పెరిగేందుకు దోహదపడింది.

## పేద ప్రజలకు ఇండ్ల స్థలాల పట్టాలు వచ్చేంతవరకు

# భూ పోరాటాలు కొనసాగిస్తాం

### పేద ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

**సిపిఐ ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్**

వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు



వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం ఉర్సు శివారు సర్వేనెంబర్ 354, 355 లోగల ప్రభుత్వ భూమి పరిరక్షించాలని నాయబ్ తాహశీల్దార్ గడ్డం రమేష్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమాన్ని మరిచిన రాష్ట్ర ప్రభుత్వం నిల్వ నీడలేని పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్ రూం ఇండ్లను కట్టి ఇవ్వాలని ఖిలా వరంగల్ మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించి పేద ప్రజలకు పంచి పట్టాలు ఇవ్వాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆ భూములను పేద ప్రజలకు పంచుతుందని అన్నారు ఖిలా వరంగల్ మండలం ఉర్సు శివారు సర్వేనెంబర్ 354 ,355 లో గల ప్రభుత్వ భూమిని కొందరు భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్కున్నా, వారిపైన చర్యలు తీసుకోని ప్రభుత్వ వేంటనే భూమిని పరిరక్షించాలని అన్నారు ఇట్టి భూములో పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను కట్టివ్వాలని 60 గజాల నివాస స్థలం కోసం పోరాడుతున్న పేదలపై ప్రతాపం చూపిస్తున్నారని అన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన హామీని నెరవేర్చక పోవడంతో పాటు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నందునే పేదలు తమకు ఇండ్ల స్థలాల కోసం సిపిఐ ఆద్వర్యంలో భూ పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం జీవో 58 ప్రకారం పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాల పంపిణీ జరిగే వరకూ పేదలకు సిపిఐ అండగా వుంటుందని చెప్పారు. అలాగే సర్వే నంబర్ 357 పై విచారణ జరిపించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సంగీ ఏలేందర్ మండల సహాయ కార్యదర్శి ఓర్సు రాజు జిల్లా సమితి సభ్యులు యండి అక్బర్ మరియు మంద నవీన్, పోలెపాక మల్లేష్, సునీత, నర్సింగ్,రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు, నీటి పారుదల శాఖలో బదిలీలు పదోన్నతులు

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-

హైదరాబాద్: నీటిపా రుదల శాఖలో జనవరి మాసాంతా నికి పదోన్నతులతో పాటు బదిలీల ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫ రాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్త మ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. నీటిపారుదల శాఖా సలహాదారు ఆదిత్య దాస్ నాథ్,ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ. ఎన్.సి జెనరల్ అనిల్ కుమార్,ఇ. ఎన్.సి ఓ%డ%యం విజయభాస్కర్ రెడ్డి లతో వేసిన ఫైవ్ మెన్ కమిటీ సిఫార్సుల మేరకే ఈ ప్రక్రియ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఇంతకాలంగా న్యాప రమైన అడ్డంకులు ఉన్నందునే జాప్యం జరిగిందని వాటిని అధిగ మించేందుకు ఫైవ్ మెన్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.బుధవారం ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌధలో తెలంగాణ ఏ.ఇ.ఇ ల అసోసియేషన్ రూపొం దించిన 2025 డైరీని మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.తెలంగాణా రాష్ట్రంలో దశాబ్దా కా లంగా నీటిపారుదల రంగం గాడి తప్పిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యానికి గాను నీటిపారుదల శాఖా సంవత్సరానికి అప్పుల కు,వడ్డీలకే 11,000 వేల కోట్లు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిం దన్నారు. గడిచిన ప్రభుత్వం ఎక్కు వ ఖర్చుచేసి తక్కువ ప్రయోజనం పొందిందని, ఆ ఫలితం ఇప్పుడు రాష్ట్ర పర్సభుత్వానికి భారంగా పరిణమించిందన్నారు. అటువంటి నీటిపారుదల శాఖాను సంవత్స రకాలంగా గాడిలో పెడుతు న్నామన్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందేలా ప్రణాళికలు రూపొందించామని ఆయన తెలిపారు. మానవ వనరు లు,మౌలిక సదుపాయాల మీద ప్రత్యేక దృష్టి సారించామన్నారు.సంవత్సరం వ్యవధిలో 700 ఏ.ఇ. ఇ లను నియమించడంతో పాటు 1800 మంది లష్కర్ లను నియమించారు



## అల్విన్ కాలనీ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షులుగా ఎత్తరి రమేష్....

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని అల్విన్ కాలనీ డివిజన్ బిజెపి అధ్యక్షులుగా ఎత్తరి రమేష్ నియమితులయ్యారు.డివిజన్ బిజెపి క్రియాశీల సభ్యుల ద్వారా అభిప్రాయ సేకరణ చేసి మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకు అధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి నియామక పత్రాన్ని ఏత్తరి రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎత్తరి రమేష్ మాట్లాడుతూ నా అధ్యక్ష పదవికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి,శేర్లింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆల్విన్ కాలనీ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ రవీందర్ రావు, మాధవరం కాంతారావు, డాక్టర్ కొరడాల నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, సెక్రెటరీ స్రవంతి, విజిత్ , దుర్గ ప్రసాద్,కేశవరావు, మణిభూషణ్, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, కమలాకర్ రెడ్డి అన్నలకు, రాజు, రఘు, తిరునగరి శ్రీనివాస్ మరియు మద్దతునిచ్చిన క్రియాశీల సభ్యులకు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే మా శక్తి కేంద్రం ఇంచార్జ్ గా ఉండి సభ్యత్వ నమోదు మరియు బూత్ కమిటీల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించి ప్రోత్సహించిన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. డివిజన్ అధ్యక్షునిగ అందరి సహకారం తీసుకుని బాధ్యతయుతంగా పార్టీని అభివృద్ధి చేయడం కోసం తన వంతు కృషి చేస్తానని ఎత్తరి రమేష్ అన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గండిపేట్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు,

తెలుగు వెలుగు జనవరి 9

గండిపేట్ వెల్ఫేర్ సొసైటీ సభ్యురాలు సుబషి గ్రూప్ ఆఫ్ ఎండి వేణుగోపాల్ రెడ్డి సతీమణి వాణి వేణుగోపాల్ రెడ్డి చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు,ఈ కార్యక్రమం లో గండిపేట్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు



## ఝాన్సీ రాణి లక్ష్మీబాయ్ సంక్రాంతి ముగ్గుల పోటీలను పర్యవేక్షించిన

**జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమకుమార్...**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ 4వ ఫేస్ సిద్ధి వినాయక దేవాలయ ప్రాంగణంలో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమమునకు ఝాన్సీ రాణి లక్ష్మీబాయ్ అసోసియేషన్ సభ్యులు ఎమ్ .వరలక్ష్మి, ఎన్ . సులక్షణ, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, కెపిహెచ్బి కాలనీ డివిజన్ బిజెపి కంటెస్టెడ్ కార్పొరేట్ ప్రియతం రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ముత్యాల ముగ్గులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతి , సాంప్రదాయాలైన ముగ్గుల పోటీలను నిర్వహించి మహిళలను మరియు భావితరాల బాలికలను ప్రోత్సహిస్తు బహుమతులను అందజేస్తున్న కమిటీ సభ్యులు అందరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ కలిగినిడి ప్రసాద్ అడబాల షణ్ముఖ పోలబోయిన శ్రీనివాస్ , పాదం సూర్య, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న

**కాంగ్రెస్ నేత బండి రమేష్ ...**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కూకట్పల్లి నియోజకవర్గంలో పరిధిలోని బోరబండ అల్లాపూర్ సఫ్దర్ నగర్ కేజీఎన్ నగర్లో లో ఖాజా గరీబ్ నవాజ్ రహమతుల్లా అలై 813వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. స్థానిక నాయకుడు యూత్ వైస్ ప్రెసిడెంట్ నజీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన ఈ ఉత్సవాలకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, ఖలీల్, కరీం, గౌస్, జమీర్, మోయిజుద్దీన్ ,సుంకన్న, వాజిద్ పాషా, విట్టల్ రెడ్డి, శివ చౌదరి, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యేకందాల జన్మదిన వేడుకలు

కూసుమంచి తెలుగు వెలుగు

గోరిలపాడు తండా గ్రామపంచాయతీలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కూసుమంచి మండలం, గోరిలపాడు తండా గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు,మరియు స్థానిక పాఠశాలలో పిల్లలకు ఫ్రూట్స్, గ్లాసులు, పెన్నులు, పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ,తేజవత్ శ్రీను, మరియు, పాలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ యువ నాయకులు, బానోత్ సుధీర్ కుమార్, బానోత్ జీవన్, బానోత్ గోపి,బానోత్ చిన్నబాబు స్థానికులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు





## కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడం విడ్డూరం...

**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ పై కక్షపూరితంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు బనాయితోందని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్ పైన కక్షపూరితంగా అక్రమ కేసు పెట్టిన సందర్భంగా ఈరోజు ఉదయం 9 గంటల 30 నిమిషాలకి కేటీఆర్ నంది నగర్ నివాసం నుండి ఏసీబీ ఆఫీస్ కి బయలుదేరే సమయంలో పెట్టిన పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు.



## ఫ్రాంక్ కి ఫీల్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన

**వడ్డేపల్లి రాజేశ్వరరావు...**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కూకట్ పల్లీ వివేకానంద నగర్ కాలనీలో ఫ్రాంకీ ఫిల్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాది ఆలోచనతో కూకట్ పల్లీ యువకిషోరం నిఖిల్ రావు స్థాపించిన ఫ్రాంకీ ఫిల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. కష్టమర్లకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా స్వయం ఉపాధి లక్ష్యంగా స్థాపించిన నీ వ్యాపారం లాభంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని నిఖిల్ రావును రాజేశ్వరరావు అభినందించి ఆశీర్వదించారు. తన ఆహ్వానాన్ని మన్నించి ఫ్రాంకీ ఫిల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావుని నిఖిల్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్ రావు, దినేష్, ప్రశాంత రావు, శంకర్ రెడ్డి, సంతోష్, శేఖర్ , విశాల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి)కి ముస్తాబు అయిన కొడిమ్యాల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం.

**కొడిమ్యాల:జనవరి9(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని వైకుంఠ ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) ని పురస్కరించుకొని స్వామి మూల విరాట్ కు,ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు.శుక్రవారం రోజున ఉదయం స్వామి వారికీ పంచామృత అభిషేకం నిర్వహించి, గజమాలలు,తోమాలలు,తులసి మాలలచే విశేషంగా అలంకరించి, ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని భక్తులకు దర్శనానికి అనుమతిస్తారు.ఇట్టి కార్యక్రమాలు ఆలయ నిర్మాణ కమిటీ,అర్చకులు, దాతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.భక్తులు సకాలమునకు ఆలయానికి విచ్చేసి ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరు.







## విద్యార్థులను అభినందించిన కొడిమ్యాల ఎస్ఐ సందీప్

**కొడిమ్యాల:జనవరి09(తెలుగు వెలుగు).**

గురువారం రోజున కొడిమ్యాల మండలం కేంద్రంలో గల ఇండో ఇంగ్లీష్ టెక్నో స్కూల్ విద్యార్థులైన గ్లాడ్సన్ తండ్రి.ప్రశాంత్ కుమార్,తొమ్మిదో తరగతి మరియు ఎండీ.సమీ తండ్రి.సల్మాన్, ఎనిమిదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు కలిసి కొడిమ్యాల బస్టాండ్ వద్దకు వెళ్లగా తమకు అక్కడ మొబైల్ ఫోన్ లభించింది. వారిద్దరూ అట్టి మొబైల్ ను కొడిమ్యాల ఎస్సైకి అప్పగించారు. కొడిమ్యాల ఎస్ఐ సందీప్ వారిద్దరిని అభినందించి ఇకపై కూడా ఇలాంటి మంచి పనులు చేయాలని మిగతా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని సూచించారు.



## శ్రీ పలుగు మీది పోచమ్మ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

### ఆలయ చైర్మన్ గా పి.మల్ల గౌడ్. వైస్ చైర్మన్ దశరథ,

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర జనవరి 9::**

హత్నూర మండలం పరిధిలోని షేర్ ఖాన్ పల్లి శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ దేవస్థానం నూతన కమిటీ చైర్మన్ గా పి. మల్ల గౌడ్, వైస్ చైర్మన్ గా పటేల్ దశరథ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ ఎన్నిక సంగారెడ్డి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు,, నూతన చైర్మన్ పి.మల్ల గౌడ్ ను వైస్ చైర్మన్ దశరథ ,కమిటీ డైరెక్టర్ గా,, శంకర్, లక్ష్మణ్ గౌడ్, స్వామి, స్వరూప,శ్రీకాంత్ దేవస్థాన అర్చకుడు ఎక్స్ అఫిషియో సభ్యులుగా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు, ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పి.మల్ల గౌడ్ మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి కోసం తన వంతు అన్ని విధాల సహకారంతో సభ్యుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు , ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అద్భుతమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు, ఆలయానికి హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని అమ్మవారిని దర్శించుకుంటారన్నారు , ఈ కార్యక్రమంలోదేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం, దేవనాదం, మాజీ వైస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, తదితరులు ఉన్నారు,





## నర్సాపూర్ పట్టణంలో తుల్జా భవాని వెడ్డింగ్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన

### ఎంపీ రఘునందన్ రావు

### మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్

**నర్సాపూర్ జనవరి 9 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

నర్సాపూర్ పట్టణంలో మెదక్ హైదరాబాద్ మెయిన్ రోడ్ లో గురువారం రోజు శ్రీ తుల్జా భవాని వెడ్డింగ్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు నర్సాపూర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ తో పాటు శ్రీ తుల్జా భవాని వెడ్డింగ్ షాపింగ్ మాల్ యజమాని కుటుంబ సభ్యులతో పాటు నరసాపూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ముఖ్య నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు



## కొత్తగూడెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎర్రగుంట విద్యార్థులకు ఉచితంగా సైకిల్ పంపిణీ

**అన్నపురెడ్డిపల్లి జనవరి 9 (తెలుగు వెలుగు ప్రతినిధి ).**

అన్నపురెడ్డి పల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం వారు ఉచితంగా 5 సైకిల్స్ ను అందచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాలు మరియు మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన క్లబ్ ప్రెసిడెంట్ పేరం సుజాత మాట్లాడుతూ విద్యార్థులలో డ్రాపట్స్ ను తగ్గించుటకు, హాజరు శాతాన్ని పెంచుటకు బాలికలకు రోటరీ క్లబ్ వారు ఈ సైకిళ్లను అందించడం జరిగిందని వివరించారు. 35000 వేల రూపాయల ఖరీదు గల 5 సైకిళ్లను, వంట వారికి 2 కుట్టు మిషన్లు (రూ 10,000 విలువగల) అదనపు ఉపాధి కొరకు అందచేశారని ప్రధానోపాధ్యాలు తెలియజేశారు. సీఎం కప్ జిల్లా, రాష్ట్ర స్థాయి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు లకవత్ జయరాం ను రోటరీ సభ్యులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. 10వ తరగతిలో మంచి ఫలితాలను సాధించిన వారికి 12000 వేల రూపాయల నగదు బహుమతులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు జె. అబ్రహాం (మాజీ జిల్లా గవర్నర్), ఎ. పాపయ్య, పి. సురేష్, వి. శేషగిరిరావు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల వంట పనివారు పాల్గొన్నారు.





## అన్నపురెడ్డిపల్లి లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె......

**అన్నపురెడ్డిపల్లి జనవరి 9 (తెలుగు వెలుగు ప్రతినిధి)**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ మరియు సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. అన్నపురెడ్డిపల్లి మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా నా వంతు సహకారం చేస్తానని ప్రభుత్వం తరపున వచ్చే ప్రతి పథకాన్ని ప్రతి కుటుంబానికి చేరే విధంగా చూస్తానని తెలిపారు. అన్నపురెడ్డిపల్లి రోడ్డు విస్తరణ సెంటర్ లైటింగ్ త్వరగా పూర్తయ్యే విధంగా ప్రజలకు ఇబ్బంది కలుక్కోకుండా చూడాలని కాంట్రాక్టర్కు సూచనలు చేశారు. 30 లక్షల తో కేజీబీవీ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేశారు మరియు ఐదు లక్షలతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







## సి2 న్యూస్ వాస్తవ తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ జనవరి 9**

సి2 తెలంగాణ న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ను తహసిల్దార్ తులసిరామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సి2 తెలంగాణ న్యూస్,వాస్తవ తెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షణ పోరాడుతూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి దోహదపడతాయని వారు కొనియాడారు.ఇలాగే ఛానల్, పత్రిక భవిష్యత్ లో ప్రజలకు మరింత చేరువై పేద ప్రజలకు మేలు చెయ్యాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఆనంద్, బాగయ్య,కృష్ణ,రవి %జ%2 తెలంగాణ న్యూస్ ఛానల్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి పవన్ తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి...

### నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను పరిశీలించిన

### కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోనిఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి అన్నారు. ఈ రోజు నుండి సీసీ రోడ్డును వినియోగంలోకి తీసుకువస్తామని తెలియచేసారు. ఈ యాప్ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, సంతోష్ బిరాదర్, రఘు, నరసింహులు, ఎఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎవరూ లేని అమ్మకు అంతక్రియలు నిర్వహించిన ఫౌండేషన్.

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన పృథ్వీరాజు

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

పటాన్చెరు మండలం బానూర్ గ్రామానికి సమీపంలో ఆరు నెలల క్రితం గుర్తుతెలియని వృద్ధురాలు సుమారు(80సం) బస్టాండ్ వద్ద తిరుగుతూ కనిపించారు. వృద్ధురాలు(అమ్మ) రోడ్డు సమీపంలో పడుకున్నప్పుడు కాలి మీద గుర్తు తెలియని టూ వీలర్ వాహనం వెళ్లడంతో కాలుకు తీవ్ర గాయం అయ్యింది. ఎటువంటి వైద్యం అందకుండానే చాల రోజులు జీవించింది. జంగయ్య అనే గ్రామస్థుడు మానవతా హృదయంతో ముందుకు వచ్చి, అమ్మను పటాన్చెరు ఇంద్రేశం వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఆ వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆమెకు వైద్య చికిత్స అందించి, కావాల్సిన అన్ని సౌకర్యాలు అందించారు. ఆరు నెలల పాటు అమ్మ (వృద్ధురాలు) ఆశ్రమంలో ఆరోగ్య సంరక్షణతో బతికారు. అకస్మాత్తుగా ఈ రోజు ఉదయం అమ్మ తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలిసిన %వీణ=% ఫౌండేషన్ సభ్యులు, స్థానిక యువకులు %వీణ=% ఫౌండేషన్ అధ్యక్షుడు మధు, జంగయ్య, వాసు, పుల్లారెడ్డి, అశోక్ కలిసి మానవీయతకు నిలువెత్తు ఉదాహరణగా ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. %వీణ=% ఫౌండేషన్ సమాజ సేవలో విశేష పాత్ర పోషిస్తూ, సేవా భావాన్ని ప్రోత్సహిస్తోంది. మానవత్వం మరియు బాధ్యతతో నిండిన ఈ ప్రయత్నం ప్రతి ఒక్కరినీ సేవా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రేరేపిస్తుంది.





# సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

## ఫిబ్రవరి 15న సెలువుదినం ప్రకటించాలని పోస్ట్ కార్డు ఉద్యమం

**పోస్ట్ కార్డ్ నీ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు పూల్ సింగ్ నాయక్**

**ఉమ్మడి మెదక్ జిల్లా సమాచార కార్యదర్శి రాజు నాయక్**

**మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ రమేష్ నాయక్ చౌహాన్**

**తెలుగు వెలుగు ప్రతినిధి పాపన్నపేట్ జనవరి 9**

మెదక్ జిల్లా పాపన్నపేట్ మండల కేంద్రంలో పాపన్నపేట్ జెడ్పి హైస్కూల్లో విద్యార్థులతో సమావేశంలో రాజు నాయక్ పూల్ సింగ్ నాయక్ రమేష్ నాయక్ మాట్లాడుతూ బంజారా సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలూవు దినం ప్రకటించాలని పోస్ట్ కార్డ్ ఉద్యమం నిర్వహించాలని నిర్ణయించుకోవడం జరిగింది అందులో భాగంగా పాపన్నపేట్ మండల కేంద్రంలో పోస్ట్ కార్డుని ఆవిష్కరించి మాట్లాడుతూ స్వతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు గడుస్తున్న బంజారాల యొక్క ఓటుతో ఎన్నో ప్రభుత్వాలు గద్దెనెక్కిన మా యొక్క గురువు సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినం ప్రకటించలేదు కావున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సేవలాల్ మహారాజ్ యొక్క జయంతిని సెలవు దినం ప్రకటించాలని పోస్ట్ ద్వారా పంపడం జరుగుతుంది యావత్ భారత దేశంలో బంజారాలో 15 కోట్ల మంది కలరు వారు ఆరాధించే దైవం సేవలాల్ మహారాజ్ ఆ దైవాన్ని ఫిబ్రవరి 15న సెలవు దినం ప్రకటించినట్లయితే యావత్ భారతదేశం లో ఉన్న బంజారా లు తమతమ మందిరాల వద్ద పండుగలు నిర్వహించుకొని భక్తిశ్రద్ధలతో ఉండగలుగుతారు కావున ఈ దేశ స్వతంత్రం కోసం దేశ హితం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అలాంటి గొప్ప వ్యక్తి యొక్క పుట్టినరోజున సెలవు దినం ప్రకటించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం ఈ పవిత్ర కార్యంలో ప్రతి తండా నాయక్ కారో భారీ పూజారి ప్రజాప్రతినిధులు బంజారా సేవాలాల్ సంఘ నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయగలరని





మనవి చేయుచున్నాము ఇట్టి కార్యక్రమంలో సక్రు నాయక్ రెడ్యా నాయక్ మోహన్ నాయక్ తుకారాం నాయక్ సురేష్ నాయక్ అంబ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మీ భద్రతే మా బాధ్యత

**ఏఎస్ఐ జి సంగన్న పాపన్నపేట్**

**తెలుగు వెలుగు పాపన్నపేట్ ప్రతినిధి జనవరి 9.**

. మీ భద్రతే మా ప్రాధాన్యత అందులో భాగంగా ప్రతి వెహికల్ ని మెయిన్ రోడ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా తనిఖీ చేస్తున్న సమయంలో మెదక్ నుంచి ఒకే ద్విచక్ర వాహనంపై ఇద్దరూ శిరస్రావణం ధరించి ప్రయాణిస్తున్న వారిని గుర్తించి మరి ఆపి పక్కన ఉన్న షాప్ నుండి శాలువా తెప్పించి మరి సన్మానం చేయించడం జరిగింది ఈ కాలంలో ఎంతోమందిని హెల్మెట్ ధరించి ప్రయాణం చేయమని మద్యపానం సేవించి ప్రయాణం చేయడం నేరమని లైసెన్ లేకుండా ప్రయాణించడం తప్పు అని ఎన్నోసార్లు ఎంతో మందిని ఫైన్ వేస్తూ వారి అలవాట్లను మార్చుకొని డ్రైవింగ్ చేసే సమయంలో క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయాలని ఎన్నోసార్లు చెప్పినా వినని ప్రస్తుత సమయంలో గొప్పగా ఇద్దరు యువకులు తమ బైక్ పై ప్రయాణిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా హెల్మెట్ ని దరిస్తూ ప్రయాణిస్తూ ఉన్న వారిని అభినందిస్తూ మా పోలీస్ శాఖ తరపున సన్మానం చేస్తున్నామని పత్రిక ముఖంగా తెలిపారు మీ సురక్షితమే మా బాధ్యత



# రోడ్డు భద్రతలపై అవగాహన కల్పించండి

**రోడ్డు భద్రతలు పాటించి ప్రమాదాలు నివారించాలి.**

**డిఆర్డిఎ-సెర్ఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలు నివారించుటకు కృషి చేయాలని డిఆర్డిఎ-సెర్ఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్ అన్నారు. గురువారం సెర్ఫ్ మండల కార్యాలయంలో నిర్వహించిన బృందావన మండల మహిళా సమైక్య నెలసరి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో జరిగే గ్రామైక్య సంఘాల సమావేశాల్లో రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రతి యువత, వాహనదారులు వేగాన్ని నివారించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరుటకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రతి మహిళా పై ఉందన్నారు. ప్రతి వాహనదారుడు విధిగా లైసెన్స్ కలిగి ఉండి, హెల్మెట్ ధరించడమే కాకుండా రోడ్డు రవాణా శాఖ నిబంధనలు పాటించాలని తెలిపారు. మైనర్ లు వాహనాలు నడిపినట్లయితే, తల్లిదండ్రులతోపాటు వాహనదారునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం వేణు బీపీఎం అశోక్ మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు అరుణ, సునీత ,సీసీలు గోలి కొమురయ్య, టి రమేష్, స్వామి, అనిల్, పర్వతగిరి వర్ధన్నపేట రాయపర్తి ఎస్వీబీ సిఆర్పిలు వివిధ గ్రామాల గ్రామ ఐక్య సంఘాల ప్రతినిధులు బొంతల మౌనిక, పద్మ, నజీమా, శ్వేత, స్వప్న, రజిత ,వనిత ,పద్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పేకాట ,కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు.....

**అన్నపురెడ్డిపల్లి జనవరి 9 (తెలుగు విలువ ప్రతినిధి)**



అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా జనవరి 13 నుండి 15 వరకు జరగబోయే సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని కోడిపందాలు,పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ఎస్ ఐ చావల చంద్రశేఖర్ హెచ్చరించారు.సంక్రాంతి పండుగ వేడుకలను సంప్రదాయంగా జరుపుకోవాలని అన్నారు.తమ సిబ్బంది తో కోడి పందాలు,ఇతర జూదం నిర్వహించకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా కోడిపందేలు,పేకాట, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.కోడి పందాలు, జూదం ఆడుతున్నట్లు తెలిస్తే 100 లేదా 8712682045 నెంబర్లకు ఫోన్ చేసి చెప్పాలని అన్నారు.సంక్రాంతి సంబరాల్లో యువత క్రికెట్,కబడ్డీ, వాలీబాల్,షటిల్,బాల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడలు నిర్వహించుకోవచ్చని అన్నారు.

# నందనం సొసైటీ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న

**మార్నెనీ రవీందర్ రావు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

నందనం ఫ్యాక్స్ కార్యాలయంలో గురువారం రోజున నిర్వహించిన నందనం రైతు సేవా సహకార సంఘం పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలపై,కర్షక మిత్ర,కొత్త పంట ఋణాలు,బంగారం రుణాలపై, రైతు రుణ మాఫీపై,ధాన్యం కొనుగోలు కేంద్రాలపై వారు సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు,డైరెక్టర్లు రాజు, బాబు,చిరంజీవి,రామచందర్,సంపత్ రావు, బుచ్చి రెడ్డి,సీఈఓ సంపత్ పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్దిదారులకు అందించిన

**పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 09**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఈరోజు రాయికోడ్ మండల కేంద్రానికి చెందిన అరుణ జ్యోతి గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినా 16500 వేయిల రూపాయల చెక్కును నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు లబ్ధిదారునికి అందించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులుఈ కార్యక్రమంలో వారితోపాటు పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,బాబు రావు,విష్ణువర్ధన్ రెడ్డి, విఠల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



# చేవెళ్ల మండల శాఖ పి. ఆర్. టి. యు. 2025 నూతన క్యాలెండరు ఆవిష్కరణ

**తెలుగు వెలుగు జనవరి 9**

పి ఆర్ టి యు 2025 వాల్ క్యాలెండరు, టేబుల్ క్యాలెండరు మరియు డైరీ ని ఆవిష్కరించిన పి ఆర్ టి యు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొనగారి కృష్ణా రెడ్డి చేవెళ్ల మండల విద్యాధికారి ఎల్ పురం దాస్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చేవెళ్ల కిషన్ చేవెళ్ల మండల స్థానిక ప్రజా ప్రతినిధులు అయిన దేవర వెంకట రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ , బండారి ఆగి రెడ్డి రమేష్ గౌడ్ కేసారంమాజీ సర్పంచ్ , టేకులపల్లి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ చేవెళ్ల మద్దెల శ్రీనివాస్, కాంగ్రెస్ యువ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించేలా మరియు పిఆర్సిని వెంటనే ప్రకటించేలా ఎంప్లాయ్ హెల్త్ కార్డ్స్ ను ఇచ్చేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 317 బాధితులకు వెంటనే న్యాయం చేయాల్సిందిగా సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను వెంటనే అమలు చేసేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు దయానంద్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మండల గౌరవ అధ్యక్షులు నరసింహారెడ్డి రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ ప్రకాష్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జయ కృష్ణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బలరాం జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ చేవెళ్ల మండల అసోసియేట్ అధ్యక్షులు థామస్ జాన్సన్ మండల కార్యదర్శి శివకుమార్ మండల మహిళా కార్యదర్శి అనిత గారు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ బుచ్చి బాబు వెంకటేశం రామచంద్రయ్య బాలాజీ సురేందర్ రాఘవేందర్ మరియు పి ఆర్ టి యు టి ఎస్ మండల ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు





# వాటర్ సప్లై కార్మికులకు పెరిగిన వేతనం అమలు చేయాలి

**కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలి**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, వాటర్ సప్లై కార్మికులకు పెరిగిన వేతనం 1000 రూపాయలు అమలు చేయాలని ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు నిర్వహించి అనంతరం ఏవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రా కార్మికులు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు, వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన వేతనం 1000 రూపాయలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందని అన్నారు గత సంవత్సరం నుండి వాటర్ సప్లై కార్మికులకు 1000 పెంచకపోవడంలో మతలబు ఏముందని అన్నారు కార్మికులకు అందరికీ పెంచాల్సిన ప్రభుత్వము కార్మికుల మధ్య వ్యత్యాసం చూపించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు కార్మికులకు వేతనాలు సరిపోక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ మాత్రము వేతనాలు పెంచకపోవడం ఏమని అన్నారు కార్మికులకు కనీస వేతనాలు 26,000 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదని ఆయన అన్నారు ఇలాంటి తరుణంలోనే మున్సిపల్ లో పనిచేసిన కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి ప్రభుత్వం పైన పోరాటం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రాజు, సంగమేశ్వర్,జనార్ధన్, రాజు శ్రీనాథ్, తాజుద్దీన్ కృష్ణ, గోవర్ధన్,కృష్ణ నాగరాజు మల్లేశం యాదగిరి తదితరులు పాల్గొన్నారు





# గాజుల్ పాడ్ గ్రామంలో ఉచిత పశు వైద్యశిబిరం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి జనవరి 09**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం పరిధిలోని గాజుల్ పాడ్ గ్రామంలో గురువారం రోజున జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధకశాఖ సహకారం తో ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యులు డాక్టర్ ముస్తాక్. గోపాలమిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వాటికి తగిన మందులు అందజేయడం జరిగిందని గోపాల మిత్రసూపర్ వైజర్ తుక్కారెడ్డి అన్నారు. ఈ శిబిరంలో 12 పశువులకు గర్భస్థ పరీక్షలు. 20 పశువులకు సాధారణ చికిత్సలు. 2 పశువులకు ఘర్భాధారణ టీకాలు. 30 దూడలకు నట్టలనివారణ మందులు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు రాజేందర్. మోహిన్. అలీమ్. సుమంత్. గ్రామ పాడిరైతులు పాల్గొన్నారు



# అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ

**తెలుగు వెలుగు ఖమ్మం**

అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ క్యాలెండర్ ను ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగిందని, యాదవులకు జనాభా ప్రాతిపదికన రాజకీయ పరంగా నష్టం జరుగుతూ ఉందని, మన ఐక్యతతో ప్రభుత్వాలకు పార్టీలకు మన సత్తా చూపించాల్సిన అవసరం ఉందని తీర్మానం చేశారని, దానికి అనుగుణంగా జిల్లాల వ్యాప్తంగా తెలంగాణలోఅఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మన ఖమ్మం జిల్లాలో కూడా భవిష్యత్తులో అలాంటి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందని తెలిపారు. వక్తలు మాట్లాడుతూ యాదవులకు, యాదవుల సమస్యలపై గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగించాలని, లేనిపక్షంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవులంతా ఏకత్రాటి పై నిలిచి పార్టీలు వర్గాలకతీతంగా, ఉద్యమించాల్సిన అవసరం ఉందని, తక్షణమే ఎన్సీడీసీ పథకాన్ని పునరుద్ధరించాలని, %చీవీ% పథకంలో బ్యాంక్ గ్యారంటీ లేకుండా మంజూరు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల పెంపకం దారులకు 10 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబాకుల శ్రీనివాస్ చేతుల నాగేశ్వరరావు, బొల్లి కొమరయ్య కనక బండి విజయలక్ష్మి , తొడేటి లింగరాజు మేకల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య, సత్తి వెంకన్న బండార్ ప్రభాకర్, మలుపుల గణేష్ ఫంకు మురళి, రాగం కోటేష్, తుప్పతి రవికుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు



# కొమ్ముల గట్టు శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు మేరకు**

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ని రావుల చంద్రశేఖర్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి జనవరి 8 తెలుగు వెలుగు న్యూస్**

కొమ్ముల గట్టు శ్రీశ్రీశ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు ఆహ్వానించారు. పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి కొమ్ముల గట్టు శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 14.01.2025నుండి 19.01.2025 జరుగుతాయని ఆలయ కమిటీ అర్చకులు సభ్యులు తెలియజేశారు.ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగానిరంజన్ రెడ్డి ని రావుల.చంద్రశేఖర్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరు అవుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్,పూజారి.శ్రీనివాసులు,నరేష్ కుమార్,వార్డ్ మెంబెర్స్ యాదగిరి,రాములు యాదవ్,అబ్బా.కృష్ణయ్య, ఉందే కోటి.నాగేంద్రం మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు ఉన్నారు.



# మహాత్మా జ్యోతి బాపూలే ,బాలుర రెసిడెన్షియల్ పాఠశాల నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు

**(,సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి ),**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు మహాత్మా జ్యోతి బాపూలే ,బాలుర రెసిడెన్షియల్ పాఠశాల నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.మరియూ జడ్జి గారు విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు.మరియుఅక్కడ హాస్టల్ వార్డెన్ ని పిల్లలకు అందించే తిండి , వసతి వివరాలు అదిగి తెలుసుకున్నారు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# సంక్రాంతి పండుగ కు ఊరెళ్తున్నారా ఇల్లు జరభద్రం

**అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**

**కొత్తవారి కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలి**

**కాలనీల్లో ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి ప్రతినిధి జనవరి 09**

**తెలుగు వెలుగు న్యూస్**

సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది. వనపర్తి జిల్లాలో పోలీసులు సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.ద్విచక్రవాహనాలు కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి.మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్తాచెదారం న్యూస్ పేపర్ పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతారు అన్న విషయాన్ని గమనించండి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరా లను ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటిలోపల సీసీ కెమెరా లు అమర్చు కొని డివిఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో పెట్టుకోండి. హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హెూమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది.సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి.నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి.కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి.ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది.సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా వనపర్తి పోలీసు వాట్సాప్ నెంబర్ 6303923200 కు సమాచారం ఇవ్వాలి.



# సంగారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో ఎంప్లాయిస్ యూనియన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి : తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి: జనవరి 9:**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోని మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం 2025 క్యాలెండర్ యూనియన్ అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంగారెడ్డి ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్, ట్రెజరర్ రమేష్ బాబు ,వైస్ ప్రెసిడెంట్ రాము, యూనియన్ సభ్యులు మనోహర్ ,విజయ్, రమేష్ ,ప్రభుదాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తంగడపల్లి మండలం సదాశివపేట లో శ్రీ ఎం రవీందర్ రెడ్డి అండ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ తరఫున శ్రీ శ్రీమతి %ణ% సుమలత గారు విద్యార్థులకు ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ చేయడమైనది( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట) ఈ సందర్భంగా శ్రీమతి సుమలత గారు మాట్లాడుతూ ...ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా తమ జీవితంలో ఇతరులకు సహాయం చేసే అవకాశం కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేందుకు తమ ట్రస్ట్ సహాయం చేస్తుందని తెలియజేశారు. మండలంలో ఎన్నో పాఠశాలకు డ్యూయల్ డెస్క్, సివిల్ వర్క్స్, వాటర్ ప్లాంట్స్ మొదలగు అవసరాలను తమ ట్రస్ట్ ద్వారా అందించామని తెలియజేశారు. %వీజుూ% శ్రీ శంకర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోపరుచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ శంకర్ గారు, %వీచీూ% శ్రీ సుధాకర్ గారు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వినయ్ కుమార్ గారు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి గారు,నారాయణ రావ్,రాం నరసింహారెడ్డి,ఐజాక్ , %జౌూ% లు నాగరత్నం,రాజేష్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ గారు ఉపాధ్యాయులు సీతామహాలక్ష్మి సంతోష, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...






# టి ఆర్ ఎస్ ఎం ఎ రాష్ట్ర కార్యదర్శిగా మాలి పటేల్ ప్రభు

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**



ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ లో సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయం కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాకు స్థానం కేటాయించడం సదాశివపేట కు గర్వకారణం సదాశివపేట పట్టణం నందు 1992 నుండి %ూదీఖా% లో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ విభాగ్ ప్రముఖ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పనిచేసి 2009 జేఏసీ ఉద్యమంలో పూర్తి సమయాన్ని ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవన ఉద్యమంలో చురుగ్గా పాల్గొని నిస్వార్థంగా పనిచేస్తున్న, 1998 జూన్ 5వ తేదీన శాంతినికేతన్ విద్యాలయం ను ప్రారంభించి 45 మంది విద్యార్థుల్లో ప్రారంభమైన పాఠశాల ఉన్నత పాఠశాల స్థాయికి ఎదిగి జిల్లాలో మంచి విద్యను అందించి ఉన్నత పాఠశాలగా శాంతినికేతన్ ను తీర్చిదిద్దిన ఘనత మాలి పటేల్ ప్రభు దే అని గుర్తించి సంగారెడ్డి జిల్లా ట్రెస్మా నాయకులు ఈరోజు పట్టణ స్థాయి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి పదవిని ప్రకటించడం చాలా సంతోషకరం ఇంతటి బాధ్యతలు నాపై అప్పగించిన గౌరవాధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు పూసల లింగాగౌడ్ గారికి సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ గారు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఆతోని రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు. మీరు ఇచ్చిన బాధ్యతను సాధ్యమైనంత వరకు రాష్ట్ర కమిటీకి సంతృప్తి చెందేలా రాష్ట్రంలోని విద్యాసంస్థలకు ఉపయోగపడేలా పనిచేస్తానని తెలియజేస్తున్నాను మా ఎన్నికల సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు

# తుజాల్ పూర్ గ్రామంలో పౌల్ట్రీ రైతు ఆత్మహత్య

**నర్సాపూర్ జనవరి 9 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

నర్సాపూర్ మండలంలోని తుజాల్పూర్ గ్రామంలో గొట్టిముక్కల యాదగిరి తండ్రి కృష్ణయ్య వయసు 52 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం కులం ముదిరాజ్ గారికి తన గ్రామ శివారులో రెండు ఎకరాల వ్యవసాయ భూమి కలదు అట్టి భూమిలో కొన్ని నెలల క్రితం ఒక భాగాన పౌల్ట్రీ షెడ్డును నిర్మించినాడు అట్టి పౌల్ట్రీ షెడ్యూల్ గాను గొట్టిముక్కల యాదగిరి కొంత అప్పు చేసినాడు మరియు తాను సాగు చేస్తున్నటువంటి భూమి తన తండ్రి పేరు మీద ఉన్నప్పటికీ తన తండ్రి తన పేరు పైన ఆ భూమిని పట్టా చేయించలేదు, ఇట్టి రెండు విషయాలను మనస్సులో పెట్టుకొని గత కొన్ని రోజులుగా తనలో తాను మనస్థాపం చెంది తన భార్యకు గొట్టిముక్కల లక్ష్మి వయసు 42 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం గారికి చెప్పుతూ బాధపడేవారు, ఇట్టి క్రమములో బుధవారం సాయంత్రం అందాజ నాలుగు గంటల సమయంలో గొట్టిముక్కల యాదగిరి తాను నిర్మించినటువంటి పౌల్ట్రీ షెడ్ నందు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య గొట్టిముక్కల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి. దర్యాప్తు చేస్తున్నామని నర్సాపూర్ ఎస్సై లింగం తెలిపారు మృతునికి ఒక కుమారుని తోపాటు ఇద్దరు పెళ్లయిన కుమార్తెలు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి:

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

### గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్లో అధికారులతో కలెక్టర్ సమీక్ష.

**సంగారెడ్డి ,జనవరి 09:-తెలుగు వెలుగు ప్రతినిధి**

జనవరి 26గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జనవరి 26, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ల తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు . గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన వేదికను తగిన శ్రద్ధతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవానికి అనువుగా జరిగే పరేడ్ ప్రదర్శనకు అన్ని శాఖల నుంచి సమన్వయం చేసుకొని వేడుకలలో ఇలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో సురక్షితమైన వాతావరణం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. పోలీసు శాఖ, ఎన్సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్,జాతీయ భావాలు, దేశభక్తి గేయలతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమం జరిగే ప్రదేశాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద శుభ్రత పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వేదిక వద్దకు వచ్చే మార్గాలను పరిశు భ్రంగా ఉంచడం,తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి పనులపై దృష్టి పెట్టాలన్నారు. దేశభక్తి



గేయలతోవిద్యార్థులు, యువతతో సాంస్కృతిక ప్రదర్శనల ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను తెలిపే శకటాల ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. వివిధ విద్యాసంస్థల నుంచి మంచి ప్రదర్శనల్ని ఎంపిక చేయడం, అవార్డుల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాజకీయ ప్రముఖులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, సంఘ సేవకులను ఆహ్వానించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తన పనిని సమయానికి పూర్తి చేసి, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ ఓ పద్మజ రాణి , పోలీస్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలి

### ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్

**వరంగల్ జిల్లా అధ్యక్షుడు తెలుగు వెలుగు**

సాకరాశి కుంట జంక్షన్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలల్లో ఉపాధ్యాయులు మరియు అకడమిక్ సిబ్బంది నియామకం మరియు ప్రమోషన్ కోసం కనీస అర్హతలు మరియు ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు నిబంధనలు, 2025 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ యుజిసి మార్గదర్శకాలను రద్దు చేయాలని అన్నారు ప్రస్తుతం పాలకులు విశ్వవిద్యాలయాలను కేంద్రీకరించి కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు తక్షణమే యుజిసి మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇర్ఫాన్, రహేల్, ఉదయ్, అర్జున్, వెంకటేష్, రంజిత్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్ జన్మదిన వేడుకలు...

### శుభాకాంక్షలు తెలియజేసిన ఏ బ్లాక్ అధ్యక్షులు బంధీగ బాలనరసింహ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ కాప్రా డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పత్తి కుమార్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారిని ఎస్సీ డిపార్ట్మెంట్ ఏ బ్లాక్ అధ్యక్షులు నందిగా బాల నరసింహ కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ నియోజక వర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు జల్లా శివ, మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిట్టాకోరు కృష్ణ బాలనగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మాధరి శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుఫ్, చంద్రశేఖర్ (చింటూ) తదితరులు పాల్గొన్నారు.



# హామీలపై నిలదీసినందుకే కేటీఆర్ పై కేసులు...

### బి ఆర్ ఎస్ వి నేత వి.అశ్వంత్ కుమార్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బి ఆర్ ఏస్వి నాయకుడు వి. అశ్వంత్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కుట్ర పూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవ హరిస్తుందని వెల్లడించారు. కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఏనాడో కేటీఆర్ వెల్లడించారని తెలిపారు. ఉద్యమంలో ఇలాంటి కేసులను ఎన్నో చూసి వచ్చారని, రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడేవాళ్లు ఎవరూ లేరన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన కేటీఆర్ పేరును జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి చేయని తప్పును జరిగిన ట్లుగా చూపించే ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. ఫార్ములా ఈ రేసు కేసులో నయా పైసా అవినీతి జరగలేదని కేటీఆర్ పలు సార్లు చెప్పారన్నారు. గ్రీన్ కో కంపెనీకి ప్రభుత్వం నుంచి ఎలాంటి సొమ్ము వెళ్లలేదని, రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కేసును పెడుతున్నారని కేటీఆర్ చెప్పారని గుర్తు చేశారు. విచారణను ఎదుర్కోవడానికి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో భారాస నేతలపై కేసులను మరిన్ని పెట్టినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కేసులు పెట్టి వేధింపులకు గురి చేసేలా కుట్రలు పన్నుతున్నారని అశ్వంత్ కుమార్ మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అడిగినందుకే జీర్ణించుకోలేక కాంగ్రెస్ కేసులతో ఇబ్బందులు పెట్టే వ్యవహారాలను చేస్తుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. రేవంత్ ప్రభుత్వంపై జనం తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. భారాస కార్యకర్తలు అధైర్య పడొద్దని, పోరాటానికి సిద్ధంగా ఉండాలని అశ్వంత్ కుమార్ అన్నారు.

# తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సన్మానించిన

### కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోపూరిసత్యనారాయణ గౌడ్.

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్ తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సన్మానించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోపూరిసత్యనారాయణ గౌడ్. ఈ సందర్భంలో తెలంగాణ నాలుగు కోట్ల ప్రజానీకాన్ని దృష్టిలో ఉంచుకొని స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చుటలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధించుటకై పలు కీలకమైన విషయాలను తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి గారితో చర్చించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి గారికి, అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారత మంత్రులకు, ఎమ్మెల్యేలకు మరియు నాయకులకు ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పిరమిడ్ ధ్యాన ప్రచారకులు దత్తు మాస్టర్, పీపుల్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా చైర్పర్సన్ నిర్మల రాణి మరియు వివిధ జిల్లాల ప్రముఖులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న

### బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఆల్విన్ కాలనీ డివిజన్ వాంబే కాలనీ బి.ఆర్.ఎస్ నాయకుడు రాజు ఆహ్వానం మేరకు అయ్యప్పస్వామి ఇరుముడుల కార్యక్రమం కూకట్పల్లి అయ్యప్పస్వామి ఆలయంలో జరుగుతుండడంతో డివిజన్ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, వెంకటేష్ నాయుడు, అక్షయ్, ధన్వీర్, ప్రవీన్, నజీర్ మరియు త్రివేణి పాల్గొన్నారు.



# సంక్రాంతి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి...

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కే.పి.ఎచ్.బి 4'వ పేస్ సిద్ధివినాయక ఆలయం వద్ద టీం - ఎస్.పీ.ఆర్ సభ్యులు వరలక్ష్మి మరియు సులోచన వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిధులు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేశారు. వారికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ముఖ్య అతిధులు పోటీలో పాల్గొన్న వారు వేసిన ముగ్గులను వీక్షించి వారిని అభినందించారు.నిర్వాహకులు వరలక్ష్మి సులోచన ప్రతి సంవత్సరం కాలనీ ప్రజలను భాగస్వామ్యం చేసి ఇలాంటి సంబరాలను నిర్వహిస్తున్నందుకు వారిని అభినందించారు. ఈసారి సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని ముఖ్యంగా యువత చైనా మాంజలను నిషేధించి జాగ్రత్త వహించి పతంగులను ఎగురవేయ్యాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొంటూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఏడవ వార్డులోని ప్రధాన మురికి కాలువలో నిండిన మట్టి ఇసుక తొలగింపు

### మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్.

**తెలుగు వెలుగు జనవరి 09.**



శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులోని ప్రధాన మురికి కాలువ లో మట్టి ఇసుక నిండి ఇబ్బందులు పడుతున్న కాలనీవాసుల వార్తలు గురువారం పలు పత్రికలలో వచ్చిన సందర్భంగా స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, అధికారులు స్పందించి గురువారం మురికి కాలువలు నిండిన మట్టి ఇసుకను జెసిబి తో తీయించారు. దీంతో కాలనీవాసులు మున్సిపల్ చైర్ పర్సన్ కు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా ప్రధాన మురికి కాలువ లో మట్టి ఇసుక నిండడంతో అధిక మొత్తంలో మురికి కాలువల లో నీరు వచ్చి ప్రక్కనగల ఇండ్ల ముందర నిలిచేవి దీంతో ఈగలు, దోమల బెడద అధికంగా ఉండేది. మురికి కాలువల లో మట్టి ఇసుక తీయడంతో ప్రస్తుతం మురికి నీరు ప్రక్కలకు వెళ్లకుండా సరాసరి కాలువ ద్వారానే వాగులోకి వెళుతున్నాయి. 1997 సంవత్సరంలో ఈ ప్రధాన మురికి కాలువ నిర్మాణం అయింది. కాబట్టి ఈ కాలువను పునర్ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# తిరుమల ఘటనపై ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి .

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 09**

తిరుమల వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా భక్తుల భద్రతకు కఠిన చర్యలు తీసుకోవాలని మోహీద్ పటేల్ గురువారం రోజున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



# అటవీ భూమిలో ఉన్న రేకుల షెడ్లను తొలగించిన అటవీ శాఖ అధికారులు

## జీవన ఉపాధి కోసమే షెడ్లు ఏర్పాటు చేసుకున్నాం గ్రామస్తులు..

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర జనవరి 9:**

హత్నూర మండల పరిధిలోని షేర్ ఖాన్ పల్లి గ్రామంలోని శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ ఆలయం వద్ద అటవీ భూమిని ఆక్రమించి రేకుల షెడ్లను నిర్మించారని అటవీ శాఖ అధికారులు బుధవారం రాత్రి సమయంలో జెసిబి సహాయంతో రేకుల షెడ్లను తొలగించారు. ఆలయం వద్ద సుమారు 50 షెడ్లలనూ నిర్మించి కల్లు మరియు తినుబండారాలు, దుకాణాలు ఏర్పాటుచేసి విక్రయిస్తున్నారు . అట్టి భూమిలో నిర్మించిన రేకుల షెడ్లను తొలగించాలని సంబంధిత అధికారులు పలుమార్లు నోటీసులు ఇచ్చిన రేకుల షెడ్ల యజమానులు తొలగించకపోవడంతో అటవీ శాఖ అధికారులు రాత్రి 12 గంటల సమయంలో జెసిబిల సహాయంతో షెడ్లను తొలగించారు దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది,జీవన ఉపాధి కోసమే ఆలయం వద్ద రేకుల షెడ్లను ఏర్పాటు చేసుకున్నామని షేర్ ఖాన్ పల్లి గ్రామస్తులు తెలిపారు.గ్రామంలోని సర్వే నంబర్ 99 లో అటవీ భూమి కాకుండా గ్రామానికి చెందిన ప్రభుత్వం భూమి కూడా ఉందని తెలిపారు. అటవీ శాఖ అధికారులు రాత్రి సమయంలో వచ్చి షెడ్లను కూల్చడంతో 20 కుటుంబాలు రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా అటవీ రెవెన్యూ శాఖ అధికారులు కలిసి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పాటు చేసి సర్వే నిర్వహించాలని కోరారు, జీవన ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న షెడ్లను తొలగించడం దారుణమని అన్నారు.



# ఇంటి వద్ద పార్క్ చేసిన ఆటో చోరీ

**వెంగళరావునగర్, జనవరి 9 :తెలుగు వెలుగు ప్రతినిధి**

ఇంటి వద్ద పార్క్ చేసిన ఆటో చోరీకి గురైన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఎల్లారెడ్డిగూడలోని ఆర్బీఐ క్వార్టర్స్ సమీపంలో జి.లక్ష్మీ తులసి(40) అనే మహిళ ఫుడ్ క్యాటరింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నది. ఎప్పటిలాగే ఫుడ్ క్యాటరింగ్ కోసం ఉపయోగించే తమ ట్రాలీ ఆటోని ఈ నెల 6వ తేదీ రాత్రి ఇంటి ముందు పార్క్ చేశారు. మరుసటి రోజు ఉదయం ఇంటి ముందు పార్క్ చేసిన ఆటో కనిపించకుండా పోయింది. దీంతో చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో బుధవారం రాత్రి మధురానగర్ పోలీసు స్టేషన్‌లో లక్ష్మీతులసి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# బెడిసికొట్టిన స్టంట్..

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి, వీడియో వైరల్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ట్రాక్టర్లతో స్టంట్ బెడిసికొట్టింది. అదుపుతప్పి ఒక ట్రాక్టర్ బోల్తాపడింది. దాని కింద నలిగి డ్రైవర్ మరణించాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జనవరి 4న ఆ జిల్లాలోని ఒక గ్రామంలో ట్రాక్టర్లతో స్టంట్ నిర్వహించారు. తేజ్‌వీర్, కలువా ఈ పోటీలో పాల్గొన్నారు. తాడుతో కట్టిన రెండు ట్రాక్టర్లను వెనక్కి లాగేందుకు వారిద్దరూ ప్రయత్నించారు.కాగా, తేజ్‌వీర్ ట్రాక్టర్‌ను కలువా నడిపే ట్రాక్టర్ చాలా మీటర్ల దూరం విజయవంతంగా వెనక్కి లాగింది. ఇది చూసి అక్కడున్న జనం కేరింతలు కొట్టారు. అయితే తేజ్‌వీర్ ట్రాక్టర్ అదుపుతప్పింది. మట్టిరోడ్డు నుంచి పక్కకు దూసుకెళ్లి బోల్తాపడింది. దానిని నడిపిన తేజ్‌వీర్ ఆ ట్రాక్టర్ కిందపడి నలిగి మరణించాడు. అక్కడున్న వారు పరుగున అతడి వద్దకు వెళ్లారు. రక్తం మడుగుల్లో తేజ్‌వీర్ చనిపోవడాన్ని చూశారు.మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఇది పోలీసుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఈ సంఘటనపై దర్యాప్తు చేశారు. ట్రాక్టర్ స్టంట్‌లో మరణించిన డ్రైవర్ తేజ్‌వీర్ మృతదేహానికి గ్రామస్తులు గుట్టుగా అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలుసుకున్నారు. అందుకే ఈ సంఘటనపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని పోలీస్ అధికారి తెలిపారు. అయినప్పటికీ వీడియో క్లిప్ ఆధారంగా మరో ట్రాక్టర్ డ్రైవర్ కలువాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రాణాలు హరించే ఇలాంటి స్టంట్లు చేయవద్దని పోలీసులు సూచించారు.



# పక్షుల పెంపకంపై గొడవ..

## 28 పావురాలను దారుణంగా చంపిన వ్యక్తి

**తెలుగు వెలుగు ప్రతినిధి**



భోపాల్: పొరుగింటి మహిళ పావురాలు పెంచడంపై ఒక వ్యక్తి ఆగ్రహించాడు. ఈ గొడవ నేపథ్యంలో 28 పావురాలను దారుణంగా చంపాడు. ఆ మహిళ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న ఆ వ్యక్తి కోసం వెతుకుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈ సంఘటన జరిగింది. సింధియా నగర్ ప్రాంతంలో నివసిస్తున్న కాజల్ రాయ్ సుమారు 50 పావురాలు పెంచుతున్నది. పొరుగున ఉండే మోహిత్ ఖాన్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో ఈ వివాదంపై వారి మధ్య పలుసార్లు గొడవలు జరిగాయి.కాగా, జనవరి 8 బుధవారం రాత్రి వేళ కాజల్ రాయ్ ఇంటి టెర్రస్ పైకి మోహిత్ ఖాన్ వెళ్లాడు. ఆమె పెంచుతున్న వాటిలో 28 పావురాలను దారుణంగా చంపాడు. పావురాల అరుపు శబ్దం విన్న కాజల్ టెర్రస్ పైకి వెళ్లింది. ఆమెను చూసి మోహిత్ ఖాన్ అక్కడి నుంచి పారిపోయాడు. 50 పావురాల్లో 28 మరణించినట్లు కాజల్ గమనించింది. మరికొన్ని తీవ్రంగా గాయపడి ఎగురలేని పరిస్థితిలో ఉండటం చూసి ఆందోళన చెందింది. పెంపుడు పావురాలు చంపిన మోహిత్ ఖాన్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది.మరోవైపు పోలీసుల ద్వారా గ్వాలియర్ జిల్లా అటవీ శాఖ అధికారులు ఈ సమాచారం తెలుసుకున్నారు. కాజల్ ఇంటికి వారు చేరుకున్నారు. చనిపోయిన పావురాలను పరిశీలించారు. వాటిని తీసుకెళ్లి పోస్ట్‌మార్టం నిర్వహించారు. అయితే పావురాల మెడలు తిప్పి, విరిచి వాటిని దారుణంగా చంపినట్లు పోస్ట్‌మార్టంలో నిర్ధారణ అయ్యింది. దీంతో జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టంతోపాటు బీఎన్ఎస్ సెక్షన్ల కింద మోహిత్ ఖాన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న అతడ్ని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

# మండలంలోని పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారిని.

**కొడిమ్యాల:జనవరి09(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండలంలోని గురువారం రోజున కోనాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి వరి పొలాలను సందర్శించడం జరిగింది.ఇందులో భాగంగా వరిలో ప్రస్తుత పరిస్థితులలో చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వలన జింక్ లోపం ఎక్కువగా గమనించడం జరిగింది. జింక్ లోప నివారణకు గాను జింక్ సల్ఫేట్ 400గ్రా ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. మరియు వరి కాండం తొలుచు పురుగు ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా కార్బొఫ్యూరాన్ 3జి 10కేజీలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి 4కేజీలు ఒక ఎకరానికి వేసుకోవాలని సూచించడం జరిగింది.అలాగే తిర్మలాపూర్ గ్రామంలోని ఆయిల్ పామ్ తోటను సందర్శించి మార్కెట్ లో ఆయిల్ పామ్ పంటకి మంచి డిమాండ్ ఉన్నందున ప్రత్యామ్నాయ పంటలలో భాగంగా ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గు చూపాలని కోరారు.దీనిలో వ్యవసాయ విస్తరణ అధికారి గ్రీష్మ మరియు రైతులు పాల్గొన్నారు.



# బాధితుల ఆందోళనతో మూతపడ్డ నర్సింగ్ హోమ్.....

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరితే సరియైన వైద్యం అందించకపోవడంతోనే తమ తండ్రి మరణించినాడని మృతుని బంధువులు మండల కేంద్రమైన శివ్వంపేట శ్రీసాయి నర్సింగ్ హోమ్ ఎదుట బుధవారం ఆందోళన చేపట్టిన విషయం అందరికి విదితమే.ఇక వివరాలలోకి వెళ్తే గూడూరు గ్రామానికి చెందిన బోయిని బిక్షపతి యాదవ్ అనారోగ్యంతో ఈనెల 3న స్థానిక శ్రీసాయి నర్సింగ్ హోమ్ కు వెళ్లగా బిక్షపతి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో కొంపల్లిలోని శిఖర ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ ఈనెల 4న బిక్షపతి యాదవ్ మరణించినాడని బాధితులు చేపట్టిన ఆందోళనతో శ్రీసాయి నర్సింగ్ హోమ్ వైద్య సేవలపై వివాదం చెలరేగడంతో చేసేదేమిలేక నిర్వాహకులు ఆసుపత్రికి గురువారం తాళం వేసుకోవడం జరిగినది.




# తొక్కిసలాట ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

**అమరావతి,జనవరి 9తెలుగు వెలుగు:**



తిరుపతి తొక్కిసలాట ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీవారి భక్తులు మృతి చెందడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ దుర్ఘటనలో గాయపడ్డవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఇలా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచార కరమని అన్నారు. తక్షణం అక్కడ పరిస్థితులను చక్కదిద్దడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న భక్తులు త్వరగా కోలుకోవాలని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు.తొక్కిసలాట జరిగి భక్తులు మరణించడం తిరుపతి ఆలయ చరిత్రలోనే ఇది తొలిసారి. గాయపడ్డవారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని అధికారులను కోరారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించిన

## పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 09**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో గురువారం నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామానికి చెందిన శేకర్ గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినా 60.000 రూపాయలు చెక్కును మరియు జుక్కల్ తాండకు చెందిన రాథోడ్ బీమా గారికి 13.500 రూపాయల చెక్కును నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు లబ్ధిదారునికి అందించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో వారితోపాటు తాజా మాజీ సర్పంచ్,మల్లికార్జున్ పాటిల్,రవి కుమార్,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు





# హైదరాబాద్ బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ సిటీ న్యూరో సెంటర్ పరామర్శించిన

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 9 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి ఆరవ వార్డు మెట్ పల్లి కి చెందిన లాలు నాయక్ బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ సిటీ న్యూరో సెంటర్ ( హైదరాబాద్)నందు చికిత్స తీసుకుంటున్న విషయం కౌన్సిలర్ కంచె.రవి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా నిరంజన్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి లాలు నాయక్ ను పరామర్శించిన ధైర్యం చెప్పారు. అదేవిధంగా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన శ్రీధర్ గౌడ్ ను కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం వైద్యులు వంశీ కృష్ణ తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్




# చెరువులు కబ్జా చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టం :

## హైడ్రా కమిషనర్ రంగనాథ్

**శంషాబాద్ రూరల్, జనవరి 9 :తెలుగు వెలుగు ప్రతినిధి**

చెరువులు కుంటలు కబ్జాకు గురవుతున్నా ఇరిగేషన్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని గొల్లవానికుంట, ధర్మోజికుంటలు కబ్జాకు గురైనట్లు ఇటీవల మీడియాలో కథనాలు రావడంతో స్పందించిన రంగనాథ్ స్వయంగా పరిశీలించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబర్ 104లో గొల్లవాని కుంట 22 ఎకరాల 23 గుంటల విస్తీర్ణంలో ఉంది.ధర్మోజికుంట సర్వే నంబర్ 73లో 10 ఎకరాల 12 గుంటల విస్తీర్ణంలో ఉన్నట్లు తెలిపారు. కానీ ఇక్కడ గొల్లవాని కుంటను పూర్తిగా ధ్వంసం చేసి భారీ భవనాలు నిర్మాణం చేపడుతున్నారు. దీంతో పాటు ధర్మోజికుంట ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు ఆక్రమంచి నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని గుర్తించిన్నట్లు ఆయన తెలిపారు. వాటిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధర్మోజికుంటను ఆక్రమించే వారు ఎంతటివారైనా చర్యలు తప్పవన్నారు.ధర్మోజికుంటను పూడ్చివేస్తూ నిర్మాణం చేస్తున్నది ఎవరని కమిషనర్ అధికారులను ప్రశ్నించగా.. కాంగ్రెస్ ఎమ్మెల్యే బంధువులుగా వివరించారు. దీంతో రెండు రోజులలో ప్రహరీ నిర్మాణం తొలగించి చెరువులో వేసిన మట్టిని ఎత్తివేయించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అసలత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# అంగరంగ వైభవంగా ఆరంభమైన రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు.

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

గీసుకొండ మండలం స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఖో ఖో సంఘం సౌజన్యంతో వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి సభాధ్యక్షుడు వహించిన జంగా రాఘవరెడ్డి . తెలంగాణ కోకో చరిత్రలను తొలిసారి సొంత మ్యాట్ల మీద నిర్వహిస్తున్నటువంటి ఈ టోర్నమెంట్లో చాలా ప్రత్యేకత ఉన్నదని వారు అన్నారు. ఇటీవలే ఈ మ్యాట్ల కొరకు జంగా రాఘవరెడ్డి పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. టోర్నమెంట్ కు సిరిసిల్ల రాజయ్య ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కూడా చైర్మన్ ఏనుగుల వెంకట్రామిరెడ్డి వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ గీసుకొండ మండల ఎమ్మార్వో రియాజ్ ఉద్దీన్ డి వై ఎస్ ఓ సత్యవాణి గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ వారు వరంగల్ డిస్ట్రిక్ట్ కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి డోనర్ ఈ టోర్నమెంట్ చైర్మన్ అల్లం బాల కిషోర్ రెడ్డి సతీ మణి స్వప్న టోర్నమెంట్ కన్వీనర్ వీరగోని రాజకుమార్ మాజీ ఎంపీపీ భీమ గాని సౌజన్య మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మ రావు సిఐ ఆకునూరి మహేందర్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబు తదితరులు పాల్గొన్నారు





# తిరుపతి ఘటనకు ఇవో, ఎఇవోలదే బాధ్యత

## భక్తులకు గంటలోనే దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలి

### బాధ్యతల నిర్వహణలో ఈ ఇద్దరూ విఫలం

### వీరి తప్పిదాలకు మేం తిట్లు తింటున్నాం

### మృతులు కుటుంబాల ఇళ్లకు వెళ్లి క్షమాపణలు చెప్పండి

### తిరుపతిలో మీడియాతో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**తిరుపతి,జనవరి9తెలుగు వెలుగు:**



తొక్కిసలాట ఘటనకు తితిదే ఈవో, ఏఈవో బాధ్యత తీసుకోవాలని, ఘటనా స్థలిలో ఉన్న పోలీసులు కూడా బాధ్యత తీసుకోవాలని, తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. అధికారులు చేసిన తప్పులకు మేం తిట్లు తింటున్నాం. తొక్కిసలాట జరిగితే సహాయక చర్యలు ఎలా ఉండాలనే ప్రణాళిక లేదు. వ్యక్తులు చేసిన తప్పులు రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్నాయి. భవిష్యత్తులో దుర్ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆ క్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావుతోపాటు జేఈవో వెంకయ్య చౌదరిపై మండిపడ్డారు. బాధ్యతలు నిర్వర్తించడంలో టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి విఫలమయ్యారన్నారు. ఈ ఘటనను బాధ్యతగా తీసుకోవాలని.. వారిద్దరికి ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సూచించారు. అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీలో ప్రక్షాళన జరగాల్సి ఉందన్నారు. ఈ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లి.. క్షమాపణ చెప్పాలని టీటీడీ పాలకమండలిలోని సభ్యులకు పవన్ కల్యాణ్ సూచించారు. తిరుపతిలో తప్పు జరిగింది క్షమించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సామాన్యుల దర్శనాలపై దృష్టి పెట్టాలని టీటీడీకి సూచించారు. రద్దీని అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు. ఈ ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అంతకు ముందు తిరుపతిలోని బైరాగి పట్టెడ పద్మావతి పార్కులో తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల తీరుపై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. భక్తులను ఒకే సారి ఎందుకు వదిలారంటూ వారిని ప్రశ్నించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పరామర్శించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పైవిధంగా స్పందించారు.

వైకుంఠద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్షమాపణలు చెబుతున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఘటన జరిగిన ప్రాంతంతో పాటు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'తప్పు జరిగింది.. బాధ్యత తీసుకుంటాం. క్షతగాత్రులు, రాష్ట్ర ప్రజలు, వేంకటేశ్వరస్వామి భక్తులు, హైందవ ధర్మాన్ని నమ్మిన ప్రతి ఒక్కరినీ క్షమించమని రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోంది. ఈ ఘటన జరగకుండా ఉండాల్సింది. క్రౌడ్ మేనేజ్‌మెంట్ సరిగా జరగలేదని భక్తులు చెబుతున్నారు. తితిదే సిబ్బంది, పోలీసులు ఉండి కూడా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. వీఐపీలపై కాదు.. సామాన్యులపైనా తితిదే దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబాల వద్దకు తితిదే సభ్యులు వెళ్లి క్షమాపణలు చెప్పాలన్నారు. 'పోలీసుల్లో కొందరు కావాలని చేశారా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. ఈ అనుమానాలన్నింటిపై విచారణ జరగాల్సి ఉంది. ఈవో, అదనపు ఈవో, పాలకమండలికి మధ్య గ్యాప్ ఉందనే వాదన ఉంది. ఇంతమంది పోలీసు అధికారులున్నా తప్పు ఎందుకు జరిగింది? పోలీసుశాఖ నిర్లక్ష్యంపై సీఎం, డీజీపీ దృష్టికి మళ్లీ తీసుకెళ్తా. తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం 8-9 గంటలు ఎదురు చూసే పరిస్థితి మారాలి. సాధ్యమైతే ఒకట్రెండు గంటల్లో దర్శనం జరిగేలా చూడాలని పవన్ కల్యాణ్ అన్నారు.

# లడ్డూను రాజకీయం చేసినందుకే ఈ దుర్ఘటన

## తిరుపతి తొక్కిసలాటపై మాజీమంత్రి గుడివాడ దిగ్భ్రాంతి

**విశాఖపట్నం,జనవరి 9తెలుగు వెలుగు:**

తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మృతిచెందడంపై మాజీ మంత్రి, వైసీపీ అగ్రనేత గుడివాడ అమర్నాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ..తీవ్రంగా స్పందించారు. గురువారం విశాఖలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తిరుపతి తొక్కిసలాట ఘటన బాధకరమని అన్నారు. ఈ ఘటన చాలా దురదృష్టకరం.. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలి.. ఎక్స్‌గ్రేషియో కోటి రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లడ్డూని రాజకీయం చేశారు.. అందుకే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని భక్తులు భావిస్తున్నారని అన్నారు. ఇందుకు కారణమైన వారి మీద కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలకు వైసీపీ తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని గుడివాడ అమర్నాథ్ అన్నారు. మోదీ భజన మానేసి తిరుపతిలో భక్తుల, సౌకర్యాల మీద దృష్టి పెడితే ప్రాణాలు పోయేవి కాదని అన్నారు. గతంలో పవన్ కల్యాణ్ సనాతన దీక్ష, హిందూ ధర్మ దీక్ష చేశారు ఇప్పుడు ఏ దీక్ష చేస్తారో చూస్తామని అన్నారు. ఈ పాప పరిహారం ఎలా సరిదిద్దుకుంటారో, సనాతన ధర్మాన్ని కాపాడే నాయకుడు ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో స్పష్టమైన ప్రకటన ఎందుకు ఇప్పించలేదని ప్రశ్నించారు. నిన్న మోదీ ఏపీకి ఎలాంటి హామీలు ఇవ్వలేదన్నారు. ఏపీ అభివృద్ధిపై మోదీ కట్టుబడి ఉన్నారా అని నిలదీశారు. గ్రీన్ హైడ్రోజన్, బల్క్ డ్రగ్ పార్క్ ఈ ప్రాజెక్టులు అన్ని మెజార్టీ గతంలోనివేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖపట్నానికి కొత్తగా ఏం తెచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. నిన్న సమావేశంలో ప్రధాని మోదీ భజన తప్పితే, ఏం కనిపించలేదని విమర్శించారు. స్టీల్ ఎ÷-లాంట్ గురించి కనీసం ఒక మాట.. ఎందుకు మాట్లాడలేదని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నిలదీశారు.



# తిరుపతి ఘటనపై చంద్రబాబు సీరియస్

### అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం

### కొత్త ప్రదేశం ఎంపిక చేస్తే జాగ్రత్తలు తీసుకోరా

### అంబులెన్స్ ఆలస్యంపైనా అధికారులపై అసహనం

### బాధ్యతలు తీసుకున్నప్పుడు సక్రమంగా నెరవేర్చరా

### బైరాగిగడ్డ ఘటనా స్థలిని పరిశీలించిన చంద్రబాబు

### అధికారుల అలసత్వంపై తీవ్ర ఆగ్రహం

**తిరుపతి,జనవరి 9 తెలుగు వెలుగు:**



తిరుపతి తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని వదిలే సమస్యే లేదని హెచ్చరించారు. టీటీడీ అధికారులపైనా సీఎం సీరియస్ అయ్యారు. ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొత్త ప్రదేశంలో పంపిణీకి సిద్ధమైనప్పుడు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పలువురు అధికారులు సీఎంకి సమాధానం చెప్పారు. డిఎస్పీ వల్లే ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. భక్తులు మొదట ప్రశాంతంగానే ఉన్నారని.. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా డిఎస్పీ గేటు తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు సమధానమిచ్చారు. అనంతరం సీఎం బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళ్లారు. వాళ్ళు ఎవరో పెట్టారని మీరు కూడా అదే ఫార్ములాను పాటించడమేంటని సీఎం ఫైర్ అయ్యారు. 'ఘటన జరకముందు చేస్తే అడ్మినిస్ట్రేషన్ జరిగాక చేస్తే గుడ్ అడ్మినిస్ట్రేషన్ ఎలా అవుతుంది? టెక్నాలజీని వాడుకుని టికెట్లు ఇవ్వడం తెలియదా? జేఈవోగా మీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా? భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టికెట్లు ఇవ్వాలని తెలియదా? భక్తుల నుంచి ఫిర్యాదు వస్తే మీరేం చేశారు? ఘటన తరువాత మీరు చేసింది ఏంటి? కనీసం వాట్సాప్ గ్రూప్ ద్వారా మీ సిబ్బంది అదేశాలు ఇవ్వలేరా?' అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి తిరుపతి వచ్చారు. నగరంలోని బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరఫున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. 'భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు? ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి. తమాషా అనుకోవద్దు' అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబులెన్స్‌ల లభ్యత గురించి సీఎం ఆరా తీశారు. బైరాగిపట్టెడలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన.. కలెక్టర్, ఎస్పీపై, అలాగే టీటీడీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు కేటాయించిన పోలీసు అధికారికి ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని అడిగారు. ఇది క్షమించాల్సిన తప్పు కాదన్నారు. టికెట్లు పంపిణీ కేంద్రంలో తొక్కిసలాటల నియంత్రణకు ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. ఇంతమంది అధికార యంత్రాంగం ఉండి టికెట్ల పంపిణీ ఎందుకు సవ్యంగా చేయలేకపోయారు?.. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఎన్ని టికెట్లు జారీ చేశారు... ఘటనా స్థలానికి అంబులెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందంటూ వరుసగా సీఎం ప్రశ్నలు సంధించారు. భక్తుల రద్దీ పెరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని.. పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోవాలని హెచ్చరించారు. బాధ్యత తీసుకున్నవారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పరిమితికి మించి భక్తులను లోపలికి ఎందుకు పంపించారని అడిగారు. భక్తులను బయటకు వదిలేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి కదా అంటూ చంద్రబాబు ఫైర్ అయ్యారు. ఈ కేంద్రం వద్ద ఎందుకు ఫెయిల్యూర్ అయ్యారు. భక్తులను ఉంచేందుకు కొత్త ప్లేస్ ఎంపిక చేసుకున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా. ఇక్కడ నియమించిన పోలీస్ ఆఫీసర్‌కు జాగ్రత్తలు చెప్పారా. ఆ గేటు తీస్తే తొక్కిసలాట జరుగుతుందని ఎందుకు ఊహించలేదు' అంటూ కలెక్టర్‌పై చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వెంట మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.

# ఎపి అప్పుడూ..ఇప్పుడూ ఐటి కేంద్రమే

## డిజిటల్ టెక్నాలజీ సదస్సులో కేంద్రమంత్రి రామ్మోహన్

**విశాఖపట్నం,జనవరి 9తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ ఐటీకి కేంద్రంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ఏపీ డిజిటల్ టెక్నాలజీ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 'సీఎం చంద్రబాబు ఐటీతో పాటు డీప్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. దీనికి ప్రధాన కేంద్రంగా విశాఖను తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఎక్కడికి వెళ్లినా విశాఖను టెక్ హబ్‌గా ప్రమోట్ చేస్తున్నారు. బుధవారం ప్రధాని మోదీ రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. లోకేశ్ కృషితో విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభించనుంది. గూగుల్ కూడా పెట్టుబడులు పెట్టనుంది. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ వచ్చాకే అభివృద్ధి ఒక స్థాయిలో పెరిగింది. విశాఖకు బహుళ జాతి సంస్థలు పెట్టుబడులతో వస్తే నగరం బాగా అభివృద్ధి చెందుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ, ఉత్తరాంధ్రపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. భవిష్యత్తులో ఈ నగరాన్ని ప్రపంచానికే గర్వ కారణంగా నిలిచేలా తీర్చిదిద్దుతాం. పౌర విమానయాన శాఖ తరఫున డ్రోన్ టెక్నాలజీ, ఏవియేషన్‌లో ఏపీకి ప్రాధాన్యత ఇస్తున్నాం' అని రామ్మోహన్‌నాయుడు చెప్పారు.



# తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

## మృతుల కుటుంబాలకు ముర్ము, మోడీల సంతాపం

**న్యూఢిల్లీ,జనవరి 9తెలుగు వెలుగు:**

బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణించారని తెలిసి బాధపడ్డాను. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్‌లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో ప్రధానమంత్రి కార్యాలయం ఇలా పేర్కొంది. 'ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది.' అని పేర్కొన్నారు. తిరుమల కొండలపై వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం బుధవారం రాత్రి వందలాది మంది భక్తులు పోటీ పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.



# చింతించాల్సిన అవసరం లేదు..

## సత్యం మీవైపే ఉంది : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్,జనవరి 9 తెలుగు వెలుగు:**

కేటీఆర్ గారూ.. ఏసీబీ కేసులో చింతించాల్సిన పని లేదు.. సత్యం మీ వైపే ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ కోసం మీరు విత్తనం నాటారు. ఇది మిలియన్ల డాలర్ల పెట్టుబడిని తీసుకువచ్చేది, తెలంగాణ యువతకు వేల ఉద్యోగాలను సృష్టించేది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతీకారంతో మత్తులో ఉన్న రేవంత్ రెడ్డి, అజ్ఞానంతో తెలంగాణ రాబరీ వ్యాలీ కోసం విత్తనాలు నాటడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. తెలంగాణను పట్టపగలే అతని కుటుంబం, అనుచరులు దోచుకోవచ్చు. సత్యానికి, అబద్దానికి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. విషానికి, విజన్‌కు మధ్య జరిగే పోరాటం ఇది. చరిత్ర ఎల్లప్పుడూ నిజం వైపే ఉంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.




# మోహన్‌బాబుకు సుప్రీంలో ఊరట

## బెయిల్ విచారణ ముగిసేవరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

**హైదరాబాద్,జనవరి9 తెలుగు వెలుగు:**



సినీనటుడు, దర్శక, నిర్మాత మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముందస్తు బెయిల్ పై విచారణ జరుగుతోందని, ఆ విచారణ ముగిసేంతవరకు మోహన్‌బాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసుపై ముందస్తు బెయిల్ మంజూరుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్‌పై విచారణ పూర్తయ్యే వరకు ఆయనను అరెస్టు చేయవద్దంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మోహన్ బాబు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జర్నలిస్ట్ పై దాడి కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ మెహన్ బాబు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తన వయసు 78 ఏళ్లని, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని అందుచేత తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టు నుంచి తనకు సానుకూల తీర్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అనుకున్నట్టుగానే గురువారం విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

# కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

### ఘటనపై ఆరా.. క్షతగాత్రులకు పరామర్శ

### బాధ్యత సక్రమంగా నెరవేర్చరా? : చంద్రబాబునాయుడు

**అమరావతి,జనవరి 9 తెలుగు వెలుగు:**

తిరుపతి ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న రాత్రి తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల పంపిణీలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా మరో 48 మంది గాయపడ్డారు. ఘటనలో గాయపడ్డ క్షతగ్రాతులను పరామర్శించేందుకు గాను గురువారం విజయవాడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో తిరుపతికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని సందర్శించి అక్కడ ఉన్న అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వేలాది మంది టోకెన్ల కోసం వస్తారని తెలిసికూడా అందుకు అనుగుణంగా ఎందుకు ఏర్పాట్లు చేయలేదని ప్రశ్నించారు. అధికారులకు బాధ్యతలు ఇస్తే వాటిని సక్రమంగా నెరవేర్చే బాధ్యత లేదా అంటూ టీటీడీ ఈవో, కలెక్టర్, ఎస్పీలపై మండిపడ్డారు. ఎందుకు జరిగింది ఈ ఘటన అంటూ నిలదీశారు. తమాషాగా ఉందా? పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోండి అంటూ చురకలంటించారు. క్యూలైన్ స్థలం వద్ద 2వేల మంది మాత్రమే ఉండేందుకు సరిపడ స్థలముంటే 2500 మంది ఎలా అనుమతిచ్చారని ,ఉదయం నుంచి టోకెన్లు జారీ చేస్తుండగా ఈ ఒక్క కేంద్రంలోనే రాత్రి ఎందుకు ప్రారంభించారని ప్రశ్నించారు. భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాక ఏం చేశారని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈవో మాట్లాడుతూ భక్తులు కూర్చున్నప్పుడు పరిస్థితి బాగానే ఉందని, బయటకు వదిలేప్పుడు ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పిందని వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా సహాయ చర్యలు, అంబులెన్స్‌ల గురించి చంద్రబాబు ఆరా తీశారు.



# డాకూ మహారాజ్ ప్రీ ఈవెంట్ రద్దు

### తిరుపతి ఘటన నేపథ్యంలో నిర్ణయం

**అనంతపురం,జనవరి9తెలుగు వెలుగు:**

అనంతపురం వేదికగా శుక్రవారం జరగాల్సిన 'డాకు మహారాజ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను రద్దు చేశారు. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రానున్న చిత్రమే 'డాకు మహారాజ్'. సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో అనంతపురంలో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించాలని టీమ్ భావించింది. ఆ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా బాలకృష్ణ అల్లుడు నారా లోకేశ్ వస్తున్నట్లు కూడా తెలిపింది. అయితే తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో దీన్ని రద్దు చేస్తున్నట్లు నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. 'తిరుపతిలో జరిగిన ఘటనకు మా చిత్రబృందమంతా ఎంతో బాధ పడుతోంది. పవిత్ర స్థలంలో ఇలాంటి ఘటన జరగడం హృదయ విదారకంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను జరపడం సరికాదని భావిస్తున్నాం. బాధాతప్త హృదయంతో, భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని అత్యంత గౌరవంతో నేడు జరగాల్సిన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నాం. ఈ కష్ట సమయంలో మీ అందరి మద్దతు ఉంటుందని ఆశిస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది.తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో భక్తులు మరణించిన విషయం తెలిసిందే. తిరుపతి ఘటనపై బాలకృష్ణ స్పందించారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# జిహెచ్ఎంసి వద్ద కంట్రాక్టర్ల మెరుపు ధర్నా

### బకాయిల చెల్లింపు కోసం డిమాండ్

### పెట్రోల్ పోసుకుని కొందురు ఆత్మహత్యాయత్నం

### కంట్రాక్టర్లతో చర్చించిన కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్,జనవరి9తెలుగు వెలుగు:**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం ఉదయం కాంట్రాక్టర్లంతా ధర్నాకు దిగారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే తమకు రావాల్సిన బకాయలు రూ. 1100 కోట్లు చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో ఓ కాంట్రాక్టర్.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పూనుకొన్నాడు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు.. అతడి ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కాంట్రాక్టర్లు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏడాదిగా బిల్లులు చెల్లించడం లేదని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఇంతలోనే ఉన్నట్టుండి ఇద్దరు కాంట్రాక్టర్లు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. తోటి కాంట్రాక్టర్లు వారిని అడ్డుకుని పెట్రోల్ బాటిళ్లను లాగేసుకున్నారు. అప్రమత్తమైన జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లను చర్చలకు పిలిచారు. పెండింగ్ బిల్లులపై కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కాంట్రాక్టర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.




# చరిత్రలో చూడని ఘోరం ఇది

### ఖచ్చితంగా ప్రభుత్వం చేసిన హత్యలే

### తిరుపతి ఘటనలో చంద్రబాబు నిర్లక్ష్యం నిజం

### భజన పరుల కారణంగానే తిరుపతి ఘటన

### ఛైర్మన్, ఇవో తదితరులపై చర్యలు తీసుకోవాలి

### సనాతన సంరక్షకుడు ఏంచేస్తున్నారు

### పవన్ కళ్యాణ్ తదితరులపై రోజా విసుర్లు

**తిరుపతి,జనవరి 9 తెలుగు వెలుగు:**

తిరుమల చరిత్రలో ఎప్పుడూ జరగని ఘోరం చూశామని మాజీ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. చంద్రబాబు అసమర్థత ఈ ఘటనతో స్పష్టమైందని విమర్శిచారు.. ఘటనకు కారణమెవరో కనుక్కోకుండా నీతి మాలిన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. అధికారులను, టీటీడీ బోర్డును ఎవరు పెట్టారని ప్రశ్నించారు.. భక్తులకు సర్వీస్ చేయాలన్న ఉద్దేశ్యం ఎవరికి లేదన్నారు.. అధికారులు చంద్రబాబు దగ్గర భజన చేస్తూ తిరుగుతూ భక్తులను గాలికి వదిలేశారని విమర్శించారు.. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు ఎవరు బాధ్యులో తేల్చాలని డిమాండ్ చేశారు. అసమర్థ టీటీడీ ఛైర్మన్, ఎస్పీ, కలెక్టర్ వలనే ఈ పరిస్థితి వచ్చిందని.. వీరు ఎవరికీ భక్తి లేదన్నారు. చంద్రబాబు భజనే వీరికి ముఖ్యమంటూ విరుచుకుపడ్డారు. పోలీసులను చంద్రబాబు సేవలో పెట్టారని.. వచ్చిన భక్తులకు కనీసం సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. ఇది ప్రభుత్వం చేసిన హత్యలే అని.. అందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. హీరో అల్లు అర్జున్‌కు సంబంధం లేకుండా తొక్కిసలాట జరిగితే ఆయనపై కేసు పెట్టారని.. మరి తిరుపతి ఘటనలో చంద్రబాబు నుంచి బీఆర్ నాయుడు, ఎస్పీలపై కేసులు పెట్టాలన్నారు. గత ఏడాది వైసీపీ హయాంలో ఎలా చేశామో అందరూ చూశారన్నారు. భక్తులకు కనీస సదుపాయాలు లేవు.. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదు.. ఇవి ప్రభుత్వం చేసిన హత్యలు.. తెలంగాణలో చూసాం.. ఓ ఘటనలో మహిళ చనిపోతే అల్లు అర్జున్ పై కేసు పెట్టారు.. ఈ ఘటనలో చంద్రబాబు నుంచి క్రింది స్థాయి అధికారులు బాధ్యత వహించాలి.. ఘటనను ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనలా కేసులు నమోదు చేశారు.. విజయవాడ హైందవ శంఖారావంలో చెప్పారు.. హిందువులను కాపాడాలని చెప్పారు.. ఇప్పుడు ఆ పీఠాధిపతులు ఏమయ్యారు.. తిరుమల లడ్డుపై బీజేపీ, టీడీపీ నేతలు ఎన్ని మాట్లాడారో అందరూ చూశారు.. మీరు చేస్తే కరెక్టు.. మరొకరు చేస్తే తప్పు అన్నట్లు చేస్తున్నారు.. ప్రధాని మోడీకి ఒకటే విజ్ఞాపన చేస్తున్నా.. బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. సనాతన యోధుడు ఈ ఘటనకు ఏ ప్రాయశ్చిత్తం చేస్తారు.. చంద్రబాబుతో రాజీనామా చేయిస్తారా.. మీరు చేస్తారా.. అంటూ పవన్ కళ్యాణ్‌పై విమర్శలు గుప్పించారు. హోం మంత్రి కేవలం ఇతరులను తిట్టడానికి తప్ప లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయటానికి పనికి రావటం లేదు.. తొక్కిసలాటకు కారణమైన బాధ్యతలపై క్రిమినల్ కేసులుపెట్టి లోపలేయాలి.. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి వల్ల గోదావరి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయారు.. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదు.. ప్రభుత్వం చేసిన హత్యలు.. చంద్రబాబు వైఫల్యం, అసమర్ధత వల్లే ఇంతమంది చనిపోయారు.' అని మాజీ మంత్రి రోజా వ్యాఖ్యానించారు.చంద్రబాబు అసమర్ధ పాలనకు నిదర్శనంగా తిరుపతి ఘటన ఉందని మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ కూడా దీనిపై స్పందించాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దారుణాలు జరుగుతున్నాయని అంటూ కామెంట్స్ చేశారు. సనాతన యోధుడిని అని చెప్పుకునే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారని నిలదీశారు. కూటమి ప్రభుత్వం ఆరుగురిని చంపేసిందని.. ఎవరి నిర్లక్ష్యం వలన జరిగిందో తేల్చాలన్నారు. అందరిపై కేసులు పెట్టించుకుని విచారణ జరిపించుకోవాలని అన్నారు. చంద్రబాబు లెగ్ మహిమ వలన ఎప్పుడూ జనాల చావులు తప్పటం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.గోదావరి పుష్కరాల సమయంలో 29 మంది చనిపోయారని.. విజయవాడలో వరదల వలన 60 మంది చనిపోయారని.. అదంతా చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే అంటూ ఆరోపణలు గుప్పించారు. అయినా సరే ఈ పాలకులకు బాధ అనిపించటం లేదన్నారు. గేమ్ ఛేంజర్ సినిమా ఫంక్షన్ మీద ఉన్న పిచ్చి శ్రీవారి భక్తుల మీద ఎందుకు చూపటంలేదని ప్రశ్నించారు. టీటీడీని టీడీపీ ఆఫీసులాగ మార్చేశారని దుయ్యబట్టారు. వైకుంఠ ఏకాదశికి ఎలాంటి సౌకర్యాలు కల్పించాలో టీటీడీ ఛైర్మన్‌కు తెలీదన్నారు. ఆయనకు భక్తి భావమే లేదని.. అలాంటి వారికి ఛైర్మన్ పదవి ఎలా ఇస్తారని అన్నారు. ఎవరిని బలి చేద్దామా? అని టీటీడీ, ప్రభుత్వం ఆలోచన చేస్తోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఎస్పీని రక్షించటానికి డీఎస్పీ మీదకు నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సిన్సియర్‌గా స్పందించి విచారణ జరపాలని మాజీ మంత్రి ఆర్కే రోజా డిమాండ్ చేశారు.



# విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా

**హైదరాబాద్,జనవరి 9 తెలుగు వెలుగు:**



విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా నియమితులయ్యారు. 2003 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణా.. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే విద్యాశాఖ సెక్రెటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించింది. దీంతో ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా యోగితా రాణాను సెక్రెటరీగా నియమించడంతో శ్రీధర్‌ను ఆ బాధ్యతల నుంచి విద్యాశాఖ రిలీవ్ చేసింది. కాగా, ఎన్. శ్రీధర్‌కు గనుల శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా 2006 బ్యాచ్‌కు చెందిన కే. సురేంద్ర మోహన్‌ను రవాణా శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీచేశారు. యోగితా రాణా.. 2003 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. 2002లో సివిల్ సర్వీసెస్‌లో మూడో ప్రయత్నంలో ఐఆర్‌టీఎస్‌కు ఎంపికయ్యారు. 2003లో సివిల్స్‌లో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడంతో విశాఖ జిల్లాలో ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్‌గా, రంపచోడవరం ఐటీడీఏ పీఓగా పనిచేశారు. ఆ తర్వాత యూఎన్‌డీపీలో మూడున్నరేండ్లు బాధ్యతలు నిర్వహించారు. 2017లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ 'ఈ-నామ్' అమలులో జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.

# తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదుష్టకరం : శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 9 తెలుగు వెలుగు:**

తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం, బాధాకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. తొక్కిసలాటలో చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, టీటీడీ బోర్డుకు విజ్ఞప్తి.. ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలి. లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. తిరుమల బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి సందర్భాల్లో అత్యధిక భక్తులు తెలంగాణ, తమిళనాడు నుంచి భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ రెండు రాష్ట్రాలతో మాట్లాడి అదనపు సిబ్బందిని సమకూర్చుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. గాయపడిన వారికి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు పంపించాలని కోరుతున్నాం అని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. హైదరాబాద్‌లో టీటీడీ కార్యాలయం ఉంది. ఇక్కడ బుకింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తే ఇలాంటి పరిస్థితి తలెత్తదు. టోకెన్లు దొరక్కపోయినా చాలా మంది వెళ్లడంతో తొక్కిసలాట జరిగే అవకాశం ఉంది. కాబట్టి హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో టోకెన్లు ఇవ్వాలి. తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించాలన్న ప్రతిపాదనను టీటీడీ బోర్డు స్వీకరించినందుకు సంతోషం. తమ వ్యాఖ్యలపై రకరకాల విమర్శలు వచ్చినప్పటికీ మేం అడిగిన దాంట్లో ధర్మం ఉందని న్యాయం చేశారు. తెలంగాణలో చాలా వరకు ప్రతి ఇంటి దైవం వెంకటేశ్వర స్వామి కాబట్టి.. దర్శనాల టోకెన్ల కోసం తెలంగాణలో కూడా కౌంటర్లు ఏర్పాటు చేయండి. తెలంగాణ భక్తులు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



# జగన్ యూకే వెళ్లేందుకు కోర్టు అనుమతి

**అమరావతి,జనవరి 9 తెలుగు వెలుగు:**

వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతిచ్చింది. ఈనెల 11 నుంచి 30వ తేదీ వరకు జగన్ యూకేలో పర్యటించనున్నారు. అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న జగన్ విదేశాలకు వెళ్లడానికి సీబీఐ కోర్టు అనుమతి తీసుకోవాలని గతంలో నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది మే 16వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ మధ్యలో లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ దేశాల్లో ఆయన పర్యటించి వచ్చారు. అనంతరం తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 3 నుంచి 25వ తేదీ వరకు యూకే వెళ్లేందుకు సీబీఐ అనుమతి కోరగా కోర్టు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. తాజాగా మూడోసారి సీబీఐకి అనుమతిని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కుటుంబసమేతంగా విదేశాలకు వెళ్లేందుకు న్యాయస్థానం అంగీకారం వ్యక్తం చేసింది.




# ఒక్కో సినిమాకు ఒక్కో తీరా..?

### గేమ్ ఛేంజర్‌కు ఎందుకు అదనపు షోలు

### సీఎం రేవంత్‌పై ఫైర్ అయిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

**హైదరాబాద్, జనవరి 9 తెలుగు వెలుగు:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణి మరోసారి నిరూపితమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. గేమ్ ఛేంజర్ సినిమాకు ఎందుకు అదనపు షోలు..? టికెట్ రేట్ల పెంపు ఎందుకు..? అని దేశపతి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ల రేట్ల పెంపు, అదనపు షోలకు అనుమతిస్తూ జారీ చేసిన జీవోతో రేవంత్ రెడ్డిది రెండు నాల్కల ధోరణి అని అర్థమైపోయింది. టికెట్ల పెంపుదల ఉండదు అని అసెంబ్లీ సాక్షిగా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. ఆయన ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు. ఈ జీవోపై వివరణ ఇవ్వాలి. గేమ్ ఛేంజర్ సినిమా వచ్చేసరికి రేట్ల పెంపుదలకు అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకమైన ప్రివిలేజ్ ఎందుకు..? ఇక నుంచి బెనిఫిట్ షోలు, అదనపు షోలు ఉండవని సీఎం నెల రోజుల క్రితం అసెంబ్లీలో ప్రకటించారు. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు ప్రివిలేజ్ ఇస్తున్నారు అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. నిజానికి దిల్ రాజు అనే వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడు కూడా కలిసి రాలేదు. ఏ ఒక్క రోజు కూడా తెలంగాణకు అండగా నిలబడలేదు. సంక్రాంతికి వస్తున్నాం ఫంక్షన్‌లో తెలంగాణ కల్చర్‌ను దిల్ రాజు అవమానించాడు. ఆయనకు ఆంధ్రాలోనే సినిమాలకు వైబ్ ఉంటుందట. తెలంగాణలో వైబ్ ఉండదట. అయితే తెలంగాణలో సినిమాలు మానుకో దిల్ రాజు. కల్లు, మాంసం దుకాణాలు పెట్టుకో.. ఇక్కడ వైబ్ ఉంటుంది. నీకు కావాల్సింది వైబ్ కదా. ఇక్కడి సినిమాలకు వైబ్ ఉండదని అంటున్నవ్ కదా.. అని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. సినిమా టికెట్ రేట్లు పెంచమన్న రేవంత్ రెడ్డి పూటకోమాట మార్చుతున్నాడు. సినిమాటోగ్రఫి శాఖ మంత్రి టికెట్ రేట్ల పెంపుదల ఉండదని ప్రకటించారు. మరి దీనిపై సమాధానం చెప్పాలి. సినిమాలు విడుదలైతే టికెట్ రేట్లు పెంచి పేద ప్రజల జేబులు లూటీ చేయొద్దన్నాడు రేవంత్ రెడ్డి. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు పెంచాల్సిన అవసరం వచ్చింది. నిజాయితీ లేని ముఖ్యమంత్రి, మంత్రులు ఉండటం దురదృష్టకరమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పేర్కొన్నారు.



# తిరుపతి ఘటనపై భిన్న వాదనలు

### డీఎస్పీ అత్యుత్సాహంతోనే ఘటన
### తగినంత మంది పోలీస్ సిబ్బంది లేకపోవడంతో దుర్ఘటన

**తిరుపతి,జనవరి 9 తెలుగు వెలుగు:**

పవిత్ర వైకుంఠ ఏకాదశి రోజున తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని భావించిన వారు టోకెన్లు తీసుకునే లోపే తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన అందరినీ తీవ్రంగా కలిచివేసింది. అసలు ఈ దుర్ఘటనకు సంబంధించి తప్పు ఎవరిదనే దానిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. టోకెన్లు తమ వరకూ రావేమో అని కొందరు భక్తులు అత్యుత్సాహం ఓ కారణమంటూ కొందరు వాదిస్తున్నారు. అయితే, అధిక సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసినా తగిన రీతిలో అధికారులు, పోలీసులు ఏర్పాట్లు చేయలేదని కొందరు విమర్శిస్తున్నారు. పోలీసుల అత్యుత్సాహం కూడా దీనికి కారణమని భావిస్తున్నారు. ఓ సెంటర్ వద్ద భక్తురాలు అస్వస్థతకు గురి కావడంతో డీఎస్పీ గేట్లు తెరవడంతోనే తోపులాట జరిగిందని ఇప్పటికే టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రకటించారు. మరోవైపు, ఈ ఘటనపై సీఎం చంద్రబాబుకు అధికారులు నివేదిక అందజేశారు. 'తొక్కిసలాట జరిగినా డీఎస్పీ సరిగా స్పందించలేదు. ఎస్పీ వెంటనే సిబ్బందితో వచ్చి భక్తులకు సాయం చేశారు. అంబులెన్స్ వాహనాన్ని టికెట్ కౌంటర్ బయట పార్క్ చేసి డ్రైవర్ వెళ్లిపోయాడు. 20 నిమిషాలైనా అతను అందుబాటులోకి రాలేదు. డీఎస్పీ, అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే భక్తులు చనిపోయారు.' అని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడ్డ క్షతగాత్రులను టీటీడీ ఛైర్మన్ సహా ఈవో, జేఈవో, ఇతర అధికారులు పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. 48 మంది గాయపడగా.. 40 మందిని డిశ్చార్జి చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన 8 మంది చికిత్స పొందుతున్నారు. తిరుపతిలోని 8 కేంద్రాల వద్ద స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల జారీకి అధికారులు ఏర్పాట్లు చేయగా.. ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించి మొత్తం 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించారు. గురువారం ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేస్తామని తెలపగా.. బుధవారం ఉదయం నుంచే రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో క్యూలైన్లలో వేచి ఉన్నారు. బైరాగిపట్టెడలోని రామానాయుడు పాఠశాల వద్ద తాకిడి తక్కువగా ఉంటుందని భావించిన భక్తులు బుధవారం ఉదయం పదింటికే అక్కడికి చేరుకున్నారు. రాత్రికి పరిసర ప్రాంతాలన్నీ రద్దీగా మారాయి. దీంతో పోలీసులు పక్కనే ఉన్న పద్మావతి పార్కులోకి భక్తులను వదిలి.. రాత్రి 8:20 గంటలకు క్యూలైన్‌లోకి అనుమతించారు. ఈ క్రమంలో తోపులాట జరగ్గా.. కొంతసేపు భక్తులను నిలిపేసి సహాయ చర్యలు చేపట్టారు. దీంతో ప్రాణనష్టం తగ్గింది. గాయపడ్డ భక్తులను అంబులెన్సులో పోలీసులు రుయా, స్విమ్స్ ఆస్పత్రులకు తరలించారు. ఈ కేంద్రం వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయకపోవడంపైనా విమర్శలు వస్తున్నాయి. భక్తులను పార్కులో ఉంచి ఒకేసారి అనుమతించడంతో ప్రాణనష్టం జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టీటీడీ అధికారులు ఏర్పాట్లలో విఫలమయ్యారని భక్తులు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటలు – భక్తులతో నిండిన పార్కు అదుపు చేసేందుకు పోలీసులు అక్కడికి భారీగా చేరుకున్నారు. సాయంత్రం 7 గంటలకు – పార్కు పూర్తిగా నిండిపోవడంతో ఎవరూ ఎటూ కదల్లేని పరిస్థితి నెలకొంది. రాత్రి 8:20 – పార్కు నుంచి టికెట్ల జారీ కౌంటర్లోకి అనుమతించడంతో భక్తుల మధ్య తోపులాట జరిగింది. ఒక్కసారిగా తోసుకుని రావడంతో ప్రాణ నష్టం జరిగింది. రాత్రి 8:40 – సంఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్సులు.. తిరుపతి స్విమ్స్, రుయా ఆస్పత్రులకు క్షతగాత్రులను తరలించారు. ఎస్పీ సుబ్బారాయుడు సిబ్బందితో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తిరుపతి తొక్కిసలాట ఘటనతో తీవ్ర విషాదం నెలకొంది. బుధవారం రాత్రి ఎటుచూసినా బాధితుల ఆర్తనాదాలు,



బాధితులకు పోలీసులు, స్థానిక భక్తులు సీపీఆర్ చేసిన దృశ్యాలే కనిపించాయి. వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేంద్రాల వద్ద జరిగిన దుర్ఘటనలో ఆరుగురు మృతి చెందగా.. 48 మందికి గాయాలయ్యాయి. అయితే, ఘటనకు పోలీసుల, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కూడా కారణమని.. సరైన ఏర్పాట్లు చేయలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. తిరుపతిలోని 8 కేంద్రాల వద్ద స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల జారీకి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించి మొత్తం 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించారు. గురువారం ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేస్తామని తెలపగా.. బుధవారం ఉదయం నుంచే రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో క్యూలైన్లలో వేచి ఉన్నారు. బుధవారం సాయంత్రానికి భక్తుల రద్దీ మరింత పెరిగింది. జీవకోన, బైరాగిపట్టెడ, శ్రీనివాసం, అలిపిరి ప్రాంతాల్లో తొక్కిసలాట జరిగింది. తొలుత జీవకోన వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద స్వల్ప తోపులాట జరగ్గా.. రాత్రి 7 గంటల సమయంలో భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించబోయారు. పోలీసులు అడ్డుకునేందుకు యత్నించినా ఒకరినొకరు తోసుకుంటూ లోపలికి వెళ్లే క్రమంలో తోపులాట జరిగింది. ఎస్పీ సుబ్బారాయుడు అక్కడికి వెళ్లి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. ఇక్కడ పరిస్థితి అదుపులోకి వచ్చిందని భావిస్తుండగానే.. ఎక్కువ మంది భక్తులుండడంతో అధికారులు వారిని పక్కనే ఉన్న శ్రీ పద్మావతి పార్కులోకి అనుమతించారు. బుధవారం రాత్రి 8:15 గంటల సమయంలో పార్కులో ఉన్న ఓ వ్యక్తి అస్వస్థతకు గురి కావడంతో ఆయనకు వైద్యం అందించేందుకు అధికారులు గేట్లు తెరవబోయారు. అయితే, క్యూలైన్లలోకి వదిలేందుకే గేట్లు తెరుస్తున్నారని భావించిన కొందరు ఒక్కసారిగా దాన్ని బలంగా తోసుకుని ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో చాలామంది భక్తులు కింద పడిపోయారు. ఈ క్రమంలో ఊపిరాడక పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పోలీసులు క్షతగాత్రులను అంబులెన్సులో రుయా, స్విమ్స్ ఆస్పత్రులకు తరలించారు. ఆస్పత్రికి వెళ్లే సమయానికే నలుగురు మృతి చెందినట్లు వైద్యాధికారులు తెలిపారు. బైరాగిపట్టెడ వద్ద జరిగిన ఘటనలోనే ఆరుగురు చనిపోయారు. అటు, సమాచారం అందుకున్న వెంటనే టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమి, ఎస్పీ సుబ్బారాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షించారు. గతంలో బారికేడ్లను ఏర్పాటు చేసి అక్కడ పరిస్థితిని అనుసరించి భక్తులను క్యూలైన్లలోకి అనుమతించేవారు. ఎన్నడూ లేని విధంగా బైరాగిపట్టెడ టోకెన్ల కేంద్రం వద్ద ఉన్న పార్కులోకి భక్తులను అనుమతించారు. బుధవారం మధ్యాహ్నం నుంచి అక్కడే కూర్చుని ఉండడంతో పలువురు అస్వస్థతకు గురయ్యారు. పార్కులో ఎక్కువ మంది ఉండడం.. వారంతా ఒక్కసారిగా వెలుపలికి వచ్చేందుకు గేటును తోయడంతో కిందపడిపోయారు. ఇదే తొక్కిసలాటకు దారి తీసిందని సమాచారం.

## ఆర్ బి ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం

**కుమ్రం భీం ఆసిఫాబాద్, జనవరి 9 తెలుగు వెలుగు:**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఇందానీ ఎక్స్ రోడ్ వద్ద గల ఆర్ బి ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పత్తి లోడుతో వచ్చిన వాహననికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వాహనంలోని పత్తితో పాటు మిల్లులో ఉన్న పత్తి దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## సీఎం చంద్రబాబు వైఫల్యం వల్లే తిరుపతిలో ఘటన : అంబటి రాంబాబు

**అమరావతి,జనవరి 9 తెలుగు వెలుగు**

చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యం వల్లే తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఘోర ప్రమాదం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఘటనలో ఆరుగురు చనిపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే విచారణ జరిపి బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా వారిపై చర్యలు తీసుకుంటేనే మరణించిన వారి ఆత్మలు శాంతిస్తాయని పేర్కొన్నారు. తిరుమల కొండపై వివాదాలు సృష్టించి, రాజకీయంగా వైసీపీని అణచివేసేందుకు టీటీడీ చైర్మన్, ఈవో, జేఈవో ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వీరికి భక్తులకు సేవ చేయాలనే దృక్పథం లేదని విమర్శించారు. వైకుంఠ ఏకాదరి ఏర్పాట్లపై కిందిస్తాయి సిబ్బంది సూచనలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారుల తప్పిదం, మానవ లోపంతోనే తొక్కిసలాట జరిగిందని ఆరోపించారు. చైర్మన్ బీఆర్ నాయుడికి దేవుడి మీద భక్తి లేదని, వైసీపీ మీద పూర్తిగా విషం చిమ్మటమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కొండ మీద రాజకీయాలు చేసి జగన్‌ను అడ్డుకునే ప్రయత్నాలే చేశారని ఆరోపించారు. కొండ మీద పాపాలు, ద్వేషాలు కొనసాగితే ఇలాంటి ప్రమాదాలే జరుగుతాయని అన్నారు. ఎస్పీ సుబ్బారాయుడు తెలుగుదేశం పార్టీ సేవలో ఉన్నారని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని కాపాడే యోధుడిగా చెప్పుకుంటున్న పవన్ కల్యాణ్ ఈ ఘటనపై ఏం సమాధానం చెప్తారని అన్నారు.



## నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం

**నల్లగొండ, జనవరి 9 తెలుగు వెలుగు:**

నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకొని పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే..మునుగోడు మండల కేంద్రంలో దొంగలు హడలెత్తించారు. వరుసగా ఐదు చోట్ల చోరీకి పాల్పడ్డారు. దుండగులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడ్డారు. మండల కేంద్రానికి చెందిన నాగరాజు స్వీట్ హౌస్‌లో రూ.70,000 నగదు, వారి ఇంట్లోనే 12 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. వడ్డెర గూడెంకు చెందిన ముద్దంగుల నర్సింహ్ ఇంట్లో రెండు లక్షల యాభై వేల నగదు అపహరించినట్లు సమాచారం. ఇదే గ్రామానికి చెందిన రాసమల్ల శ్రీరాములుకు చెందిన బైక్ అపహారణకు గురైంది. మునుగోడు లోని వెనిగల పురుషోత్తమ్ ఇంట్లో రూ.60,000 నగదు, అరకిలో వెండి ఎత్తుకెళ్లారు. ఫారెస్ట్ ఆఫీస్‌లో సైతం దొంగతనం జరుగడం విశేషం. కాగా, వరుస దొంగతనాలతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతు న్నారు. నిందితులను త్వరగా పట్టుకొని రక్షణ కల్పించాలని కోరుతున్నారు.



## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

### ముగ్గురు నక్సల్స్ హతం

**ఛత్తీస్‌గఢ్, జనవరి 9 తెలుగు వెలుగు:**

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.



## తొక్కిసలాట ఘటనపై మంత్రుల విచారం

### ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శలు
### మృతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పున పరిహారం

**తిరుపతి,జనవరి 9తెలుగు వెలుగు:**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశికి ముందు ఇలాంటి ఘటన దురదృష్టకరమని మంత్రులు అన్నారు. తిరుపతి తొక్కిసలాటలో మృతిచెందిన వారికి ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని మంత్రి వెల్లడించారు. తిరుపతి ఘటనలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను రుయా ఆస్పత్రి వద్ద రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పార్థసారథి, ఆనం రామనాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు పరామర్శించారు. ఆపై మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. బాధితులకు ప్రభుత్వం అండంగా ఉంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి అనగాని తెలిపారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. తిరుపతి ఘటనలో కుట్ర కోణం ఉందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే బాధ్యతారాహిత్యంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం సొంతూర్లకు పంపుతామని, అలాగే గాయపడిన వారికి మెరుగైన చికిత్సకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. కాగా.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సాధారణ భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన టోకెన్ కేంద్రాల వద్ద తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో ఊపిరాడక అనేక మంది అల్లాడిపోయారు. ఈ ఘటనలో ఆరుగురు మృత్యువాత పడగా.. చాలా మంది గాయపడ్డారు. క్షతగాత్రులు ప్రస్తుతం రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరోవైపు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అవడంతో.. వారి వారి స్వగ్రామాలకు ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసులు తరలించారు. అలాగే తొక్కిసలాటపై తిరుపతి పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. బైరాగిపట్టెడి రామానాయుడు స్కూల్ దగ్గర జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కోరారు.



## తిరుపతి ఘటనపై సిఎం చంద్రబాబుకు నివేదిక

**అమరావతి,జనవరి 9తెలుగు వెలుగు:**



తిరుమలలో తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అధికారులు నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. డీఎస్పీ అత్యుత్సాహం వల్ల ఒక్కసారిగా భక్తులు రావడంతో తొక్కిసలాట జరిగిందని.. ఘటనపై డీఎస్పీ సరిగా స్పందించలేదని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. 'ఎస్పీ వెంటనే సిబ్బందితో వచ్చి భక్తులకు సాయం చేశారు. అంబులెన్స్ వాహనాన్ని టికెట్ కౌంటర్ బయట పార్క్ చేసి డ్రైవర్ వెళ్లిపోయాడు. 20 నిమిషాల పాటు డ్రైవర్ అందుబాటులోకి రాలేదు. డీఎస్పీ, అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే భక్తులు చనిపోయారు' అని నివేదికలో వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన జరిగిన తర్వాత డీఎస్పీ తీరుపై ఎస్పీ సుబ్బారాయుడుకు కలెక్టర్ ఫిర్యాదు చేశారు. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మృతి చెందారు. ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు.. డీజీపీ, టీటీడీ ఈవో, తిరుపతి కలెక్టర్, ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఘటనకు కారణాలు, ప్రస్తుత పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు ఎందుకు చేయలేదని అధికారులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

## గర్ల్‌ఫ్రెండ్ కోసం గ్యాంగ్‌స్టర్ 12 కార్లతో స్టంట్

### వైరల్ అవుతున్న వీడియో

**కాన్పూర్, జనవరి 9 తెలుగు వెలుగు:**

గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డే సందర్భంగా.. యూపీలోని గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్.. బ్లాక్ కార్లతో స్టంట్ చేశాడు. 12 నలుపు రంగు కార్లతో అతను తన గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డేను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ కార్లకు బ్లాక్ ఫిల్మ్ వేసి, నెంబర్ ప్లేట్లు లేకుండా.. కాన్పూర్ సిటీలో హంగామా చేశాడు. అంతేకాదు సిటీలోని డీసీపీ ఆఫీసు వద్ద గట్టిగా హారన్లు కూడా మోగించాడు. గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్‌పై 30 క్రిమినల్ కేసులు ఉన్నాయి. నల్లరంగు కార్ల వీడియో వైరల్ కావడంతో అతన్ని అరెస్టు చేశారు. ఆదివారం రోజు తన గర్ల్‌ఫ్రెండ్‌ను కారులో ఎక్కించుకుని.. కాన్వాయ్‌ను తీసుకెళ్లాడు. ఆ కాన్వాయ్ కార్లను నిర్లక్ష్యంగా నడిపించారు. వాటితో స్టంట్స్ కూడా చేశారు. ఆ కార్లలో అక్రమ ఆయుధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాన్వాయ్‌లో ఏ ఒక్క కారుకు కూడా నెంబర్ ప్లేట్ లేదు. రెండింటికి మాత్రం సైరన్లు ఉన్నాయి. ఓ కారుకు ఉన్న జెండా స్పష్టంగా లేదు. పాదాచారులకు ఇబ్బంది కలిగే రీతిలో కాన్వాయ్‌లోని వాహనాలు దూసుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే అజయ్ థాకూరే కార్ల స్టంట్‌కు చెందిన వీడియోను ఆన్‌లైన్‌లో పోస్టు చేశాడు. దీంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. మంగళవారం ఆ గ్యాంగ్‌స్టర్‌ను అరెస్టు చేశారు. అతనిపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. రిజిస్టర్ కాని వాహనాలతో స్టంట్ చేసినట్లు గుర్తించామని డీసీపీ ఆశిష్ శ్రీవాత్సవ తెలిపారు. ఆ కార్ల ఓనర్లను గుర్తించే పనిలో ఉన్నామన్నారు. వాహనాల చట్టం ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.





# సోషల్ మీడియాలో వేధింపులు పోలీసులను ఆశ్రయించిన మరో నటి

సోషల్ మీడియా ద్వారా వేధింపులు పెరిగిపోతున్నాయి. సామాన్యులతోపాటు పలువురు సెలబ్రిటీలు కూడా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. మొన్నటికి మొన్న మలయాళీ బ్యూటీ హనీరోజ్.. సోషల్ మీడియా ద్వారా తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో నటికి కూడా అదే పరిస్థితి ఎదురైంది. కథానాయిక నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంది. ఈ విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియా ద్వారా తనను ఇబ్బందికి గురిచేస్తూ, వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాదు తనను చంపేస్తానంటూ బెదిరింపు కామెంట్స్ పెడుతున్నట్లు తెలిపింది. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. నటి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పాన్ ఇండియా చిత్రాల్లో మెరిసేందుకు సిద్ధమైంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో 'హరిహర వీరమల్లు', పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'రాజా సాబ్'లో నటిస్తోంది. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. ఇక ఈ రెండు చిత్రాలతోపాటు తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తోంది ఈ ఇస్మార్ట్ భామ.

# సెట్‌లో బాలకృష్ణను హత్తుకొని ఏడ్చిన చిన్నారి

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా ఈ సినిమా చివరి రోజు షూటింగ్‌లో భావోద్వేగపూరిత సన్నివేశం చోటుచేసుకుంది. డాకు మహారాజ్‌లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన వేద అగర్వాల్ తన నానాజీ (బాలకృష్ణ)కు వీడ్కోలు పలికే సమయం రావడంతో ఎమోషనల్ అయింది. కన్నీళ్లు పెట్టుకుంటున్న వేదను దగ్గరకు తీసుకొని ఓదార్చాడు బాలకృష్ణ. సెట్స్‌లో నటీనటుల మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుందో కండ్లకు కట్టినట్టు చూపించే ఈ సీన్‌ను చూసి అక్కడున్నవాళ్లంతా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# ఆశక్తి రేకిస్తున్న అనూ ఇమ్మాన్యుయేల్ లుక్



మజ్ను సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది అనూ ఇమ్మాన్యుయేల్. తెలుగులో గోపీచంద్, అల్లు అర్జున్, పవన్ కల్యాణ్, రవితేజ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ యూనెటెడ్ స్టేట్స్ భామ పాపులర్ సినిమాటోగ్రఫర్ ఆండ్రీవ్ బాబు దర్శకత్వంలో సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి బూమరాంగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చీకట్లో ఉన్న ఓ ఇంటి ముందు డెడ్‌బాడీలు కనిపిస్తుండగా.. ఓ వ్యక్తి వాటి మధ్యలో నుంచి కుక్కను పట్టుకుని వస్తుండటం చూడొచ్చు. మరోవైపు అనూ ఇమ్మాన్యుయేల్ షాకింగ్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. మొత్తానికి ఈ సారి ఏదో సస్పెన్స్ స్టోరీతో పక్కా హిట్ కొట్టేందుకు రెడీ అవుతుందని అర్థమవుతోంది. ఈ చిత్రంతో ఆండ్రీవ్ బాబు దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఆండ్రీవ్ బాబు ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కూడా పనిచేస్తుండటం విశేషం. యూనిక్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీలో శివ కందుకూరి లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెన్నెల కిశోర్, వైవా హర్ష ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మై3 ఆర్ట్స్ బ్యానర్లపై లండన్ గణేశ్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఊట్ల నిర్మిస్తున్నారు. సితార ఫిలిమ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్ పనులు చూసుకోనుంది.రెండు స్టోరీ లైన్స్ ఆధారంగా కర్మ థీమ్‌తో సమాంతరంగా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. లండన్‌లోని అందమైన లొకేషన్లలో కొనసాగుతోంది. ఆండ్రీవ్ బాబు రామ్ నటించిన కందిరీగ, ఎందుకంటే ప్రేమంటే, సాయి దుర్గ తేజ్ నటించిన తేజ్ ఐ లవ్ యూ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేశాడు. గతేడాది రవితేజతో కలిసి నటించిన రావణాసుర, కార్తీతో నటించిన జపాన్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో తన ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది అనూ ఇమ్మాన్యుయేల్.

# శ్రద్ధాకపూర్ న్యూ హెయిల్ స్టైయిల్



తెలుగులో సూపర్ క్రేజ్‌తోపాటు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్. ప్రభాస్‌తో కలిసి నటించిన సాహో చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. శ్రద్ధాకపూర్ ఓ వైపు గ్లామరస్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుంది. గతేడాది స్త్రీ 2 సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ భామ నెట్టింట ఎంత చురుకుగా ఉంటుందో తెలిసిందే. తాజాగా శ్రద్ధాకపూర్ న్యూ హెయిర్ కట్ చేయించుకుంది. సెలూన్‌లో హెయిర్ స్టైల్ సెట్ చేయించుకున్న తర్వాత సెల్ఫీ దిగింది శ్రద్ధాకపూర్ . కొత్త సంవత్సరం.. కొత్త జుట్టు.. అంటూ న్యూ హెయిర్ స్టైల్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రద్ధాకపూర్ ఇలా కొత్త హెయిర్ స్టైల్ చేయించుకోవడం వెనుక సీక్రెట్ ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. స్త్రీ 2 తర్వాత శ్రద్ధాకపూర్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.

# బీటౌన్ హీరో శ్రీలీల డేటింగ్ ఫొటోలు వైరల్



శ్రీలీల ఈ పేరు తెలియని వారు ఉండరు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్ని నెలల క్రితం వరకు వరుస ఫ్లాప్స్ చూసి.. ఇక శ్రీలీల పని అయిపోయింది అనుకున్నారు అంతా. కానీ, ఇటీవలే రిలీజైన 'పుష్ప 2'లో ఆమె చేసిన 'కిస్సిక్' సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా విపరీతమైన క్రేజ్‌ని సొంతం చేసుకుంది. ఈ సాంగ్ తర్వాత ఆమెను అంతా శ్రీలీలకు బదులు



'కిస్సిక్ లీల' అని పిలుస్తున్నారు. ఇదిలా ఉంటే.. శ్రీలీలకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం నెట్టింట షేక్ చేసేస్తోంది. ఆమె ఓ బాలీవుడ్ హీరోతో డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది శ్రీలీల తాజాగా ముంబైలో దర్శనమిచ్చింది. అక్కడ ఓ రెస్టారెంట్‌లో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో కలిసి కనిపించింది. వీరిద్దరూ రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మీడియాకి ఫోజులు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు వీరిద్దరూ కలుసుకోవడంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీరు ఇప్పుడు ఎందుకు కలుసుకున్నారు..? ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారా..? అంటూ చర్చించుకుంటున్నారు. అయితే, మూవీ విషయమై ఆమె ముంబైకి వెళ్లినట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నారు. అక్కడ అనుకోకుండా ఇబ్రహీంని కలుసుకుందని చెబుతున్నారు. అంతకు మించి వారిద్దరి మధ్యా ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని అంటున్నారు. అదే సమయంలో ఇబ్రహీం ఖాన్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇబ్రహీం సినిమాలో శ్రీలీలను నటిగా ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ గురించి చర్చల్లో భాగంగానే ఇద్దరూ కలిసినట్లు టాక్ వినిపిస్తోంది. మరోవైపు శ్రీలీల ప్రస్తుతం నితిన్‌తో కలిసి రాబిన్ హుడ్, పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. వీటితోపాటు %= %75 ప్రాజెక్ట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# ఎమర్జెన్సీ విషయంలో నేను చేసిన పెద్ద తప్పు అదే : కంగనా



బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ' . 1975-77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రం విషయంలో తాను కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయకుండా ఉండాల్సిందని.. అది తాను చేసిన పెద్ద తప్పు అని వ్యాఖ్యానించారు. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించడం, సినిమా విడుదల ఆలస్యం కావడం వల్ల తాను చాలా బాధపడ్డట్లు తెలిపింది. డైరెక్ట్‌గా ఓటీటీలోకి వెళ్లుంటే మంచి డీల్ దొరికేదని అభిప్రాయపడ్డారు. అప్పుడు సెన్సార్ బాధలు కూడా ఉండేవి కావన్నారు. అంతేకాకుండా ఈ చిత్రానికి దర్శకత్వం వహించాలనుకోవడం తాను చేసిన మొదటితప్పుగా కంగన చెప్పుకొచ్చారు. ఇందిరా గాంధీ మూడు పర్యాయాలు ప్రధానిగా చేశారని.. ఆ సమయంలో ఎన్నో ఘటనలు చేటుచేసుకున్నట్లు గుర్తు చేశారు. గతంలో ఇందిరా గాంధీపై 'కిస్సా కుర్సీ కా' మూవీ వచ్చిందని కంగన తెలిపారు. ఆ చిత్రాన్ని ఎవరూ చూడలేదని.. అందుకు కారణం రిలీజ్ కాకుండానే ఆ చిత్రాన్ని బ్యాన్ చేశారన్నారు. ఆ చిత్రానికి సంబంధించిన ఫైల్స్ కూడా దగ్ధం చేసినట్లు చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందిరా గాంధీపై ఏ ఒక్కరూ సినిమా తీసే ధైర్యం చేయలేదన్నారు. ఇప్పుడు ఈ సినిమా చూశాకా నేటి తరం వారికి ఇందిరా గాంధీ మూడుసార్లు ప్రధాని ఎలా అయ్యారో తెలుస్తుందని చెప్పుకొచ్చారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690